




# ఆకాంక్ష


T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | శుక్రవారం 04 -07-2025 | సంపుటి : 01 సంచిక :205 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla


# కేసీఆర్ ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల

**ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యుల బృందం ఒక అధికారిక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది**

- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నట్టుండి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో
- రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, సోడియం స్థాయిలు తగ్గడం వంటి సమస్యలు
- సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నట్టుండి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయనకు జ్వరం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, సోడియం స్థాయిలు తగ్గడం వంటి సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇంతకీ కేసీఆర్‌కు ఏమైంది..? ఆయన ఆరోగ్యం ఎలా ఉంది..? పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.

# తెలంగాణలో జోరుగా వానలు

- తెలంగాణకు రెయిన్ అలర్ట్
- పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ
- రుతుపవన ద్రోణి ప్రభావంతో వర్షాలు

**తెలంగాణ, ఆకాంక్ష :**

రుతుపవన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో గత రెండ్రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ వాతావరణ శాఖ వివరాల ప్రకారం నేడు కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రుతుపవనాలు చురుగ్గా మారటంతో వర్షాలు కురుస్తున్నాయని.. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ జారీ చేసింది. రుతుపవన ద్రోణి ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. భారత వాతావరణ శాఖ (%×వీణ%) విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం.. నేడు ఉత్తర

మిగతాది 2 లో...



# భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

- రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాల కొనుగోలుకు ఆమోదం
- రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ నేతృత్వంలో డీఏసీ సమావేశం
- పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే సేకరణ
- 'మేక్ ఇన్ ఇండియా'తో పెరిగిన రక్షణ ఉత్పత్తులు, ఎగుమతులు

**న్యూ ఢిల్లీ, ఆకాంక్ష :**

భారత రక్షణ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేసింది. సుమారు రూ. 1.05 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు, ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ అధ్యక్షతన ఉన్న రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) గురువారం



మిగతాది 2 లో...

# ఆ 45 సెకన్ల సమయం మా తలరాతను నిర్ణయించింది

- భారత్ బ్రహ్మోస్ దాడిపై పాక్ ప్రధాని సలహాదారు సంచలన వ్యాఖ్యలు
- ఆ క్షిపణి అణ్వాయుధమో కాదో తేల్చుకోడానికి 45 సెకన్లే సమయం
- తృటిలో అణుయుద్ధ ప్రమాదం తప్పిందన్న రాణా సనావుల్లా
- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'
- ఆపరేషన్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదుల హతం
- నాలుగు రోజుల తీవ్ర ఘర్షణల తర్వాత కాల్పుల విరమణ

మిగతాది 2 లో...



# సర్పంచ్,ఎం.పి.టి.సి ఎన్నికలు:సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

- స్థానిక సంస్థల ఎన్నికలకు మేం సిద్ధం
- త్వరలోనే ఎన్నికకు నోటిఫికేషన్
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- రైతులకు పండగలాంటి వార్త చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ, ఆకాంక్ష :**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని



మిగతాది 2 లో...

# బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ గురి తప్పింది

- తెలంగాణ పోలీసులు, అధికారుల తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ తీవ్ర హెచ్చరికలు
- ముఖ్యమంత్రి, మంత్రుల ఆదేశాలతో అక్రమ కేసులు పెడితే భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు.
- పోలీసులు రాజ్యాంగానికి విధేయులై ఉండాలని, రాజకీయ నాయకులకు బానిసలు కాకూడదని సూచించారు

**తెలంగాణ, ఆకాంక్ష :**

ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ అధికారి రాజీనామా నేపథ్యంలో తెలంగాణ పోలీసులు, అధికారుల తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల ఆదేశాలతో అక్రమ కేసులు పెడితే భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయులై ఉండాలని, రాజకీయ నాయకులకు బానిసలు కాకూడదని సూచించారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే వారే బాధ్యులవుతారని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ, పోలీసు

# దశాబ్దాలుగా రాయచోటిలో మకాం

**అల్-ఉమ్మా ఉగ్రవాదుల అరెస్ట్‌తో విస్తుపోయే నిజాలు**

- రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన పోలీసులు
- వీరు 'అల్ ఉమ్మా' ఉగ్రవాద సంస్థకు చెందినవారని గుర్తింపు
- నిందితుల ఇళ్లలో భారీగా పేలుడు పదార్థాలు, 20 కిలోల సూట్‌కేస్ బాంబు స్వాధీనం
- దేశంలోని ప్రధాన నగరాల మ్యాప్‌లు, రైల్వే రూట్లు లభ్యం
- విచారణకు అడ్డుపడిన ఉగ్రవాదుల భార్యలనూ అరెస్ట్ చేసిన పోలీసులు

**తెలంగాణ, ఆకాంక్ష :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో దశాబ్దాలుగా సాధారణ జీవితం గడుపుతున్న ఇద్దరు వ్యక్తుల ముసుగు తొలగడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 'అల్ ఉమ్మా' ఉగ్రవాద సంస్థకు చెందిన ఈ ఉగ్రవాదుల

## భారత రక్షణ రంగం బలోపేతం దిశగా కీలక ముందడుగు

ఆమోదం తెలిపింది. ఈ కొనుగోళ్లన్నీ పూర్తిగా దేశీయ కంపెనీల నుంచే చేపట్టనుండటం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి పెద్ద ఊతంగా నిలవనుంది. ఈ సమావేశంలో త్రివిధ దళాల అవసరాల కోసం క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలు (ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్), ఆర్మర్డ్ రికవరీ వాహనాలు, ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి 10 కీలక ప్రతిపాదనలకు 'అవసర ఆమోదం' (%ూశీచీ%) లభించింది. వీటితో పాటు నౌకాదళం కోసం మైన్ కౌంటర్ మెజర్ వెస్సెల్స్, సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ వంటి అత్యాధునిక పరికరాలను కూడా సేకరించనున్నారు. ఈ కొత్త ఆయుధాలు, వ్యవస్థల చేరికతో త్రివిధ దళాల కార్యాచరణ సామర్థ్యం మరింత పటిష్ఠం కానుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సదస్సులో మాట్లాడిన రాజ్?నాథ్ సింగ్, దేశీయ రక్షణ ఉత్పత్తులు రికార్డు స్థాయికి చేరాయని తెలిపారు. "పదేళ్ల క్రితం కేవలం రూ. 43,000 కోట్లుగా ఉన్న మన రక్షణ ఉత్పత్తి, ఇప్పుడు రూ. 1.46 లక్షల కోట్లను దాటింది. అదే విధంగా, రూ. 600–700 కోట్లుగా ఉన్న మన రక్షణ ఎగుమతులు నేడు రూ. 24,000 కోట్ల రికార్డును అధిగమించాయి" అని ఆయన వివరించారు. దేశ భద్రతకు, శ్రేయస్సుకు 'మేక్ ఇన్ ఇండియా' విధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయాణంలో 16,000కు పైగా ఎంఎస్ఎంఈలు భాగస్వాములై లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని మంత్రి తెలిపారు.

## ఆ 45 సెకన్ల సమయం మా తలరాతను నిర్ణయించింది



న్యూ ఢిల్లీ, ఆకాంక్ష : 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్ బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులతో పాకిస్థాన్ పై విరుచుకుపడింది. తాజాగా ఈ దాడులపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సలహాదారు రాణా సనావుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో తమ దేశం అణుయుద్ధం అంచు వరకు వెళ్లిందని సనావుల్లా సంచలన విషయాన్ని అంగీకరించారు. భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణి అణ్వాయుధాన్ని మోసుకొస్తోందా లేదా అని నిర్ధారించుకోవడానికి తమ సైన్యానికి కేవలం 30 నుంచి 45 సెకన్ల సమయం మాత్రమే లభించిందని, అదే తమ తలరాతను నిర్దేశించిందని ఆయన ఒక పాకిస్థానీ న్యూస్ ఛానల్‌కు తెలిపారు. "భారత్ నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌పై బ్రహ్మోస్ క్షిపణిని ప్రయోగించినప్పుడు, దాన్ని విశ్లేషించడానికి మా సైన్యానికి కేవలం 30–45 సెకన్ల సమయం ఉంది. అంత తక్కువ సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోవడమైనా అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి. ఒకవేళ మా వైపు వారు పొరపాటుగా అర్థం చేసుకుని ఉంటే, అది ప్రపంచవ్యాప్త అణుయుద్ధానికి దారితీసేది" అని సనావుల్లా వివరించారు. రావల్పిండిలోని చక్లాలాలో ఉన్న నూర్ ఖాన్ పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన కీలక స్థావరం. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను హతమార్చడంతో భారత్ ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్‌లోని నూర్ ఖాన్, సర్గోధా, భోలారీ, జాకబాబాద్‌తో సహా పలు వైమానిక స్థావరాలపై దాడులు చేసి రన్‌వేలు, హ్యాంగర్లను ధ్వంసం చేసింది. భారత్ దాడుల తర్వాత, పాకిస్థాన్ సైన్యం డ్రోన్లు, క్షిపణులతో పశ్చిమ భారతదేశంపై దాడికి ప్రయత్నించగా, భారత రక్షణ వ్యవస్థలు వాటిని విజయవంతంగా అడ్డుకున్నాయి. అనంతరం, భారత్ పాకిస్థాన్ భూభాగంలోని కీలక సైనిక లక్ష్యాలను ఛేదించింది. ఇరు దేశాల మధ్య నాలుగు రోజుల పాటు తీవ్ర స్థాయిలో క్షిపణి, డ్రోన్ దాడులు జరిగిన అనంతరం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది

## దశాబ్దాలుగా రాయచోటిలో మకాం




నివాసాల్లో పోలీసులు జరిపిన సోదాల్లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఏకంగా 20 కిలోల బరువున్న సూట్‌కేస్ బాంబు లభ్యం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. దేశంలోని మూడు మహానగరాలపై దాడి చేసేందుకు వీరు ప్రణాళికలు రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం తమిళనాడు పోలీసులు ఒక నాన్–బెయిలబుల్ వారెంట్‌పై అబూబకర్ సిద్ధిఖీ (అలియాస్ అమానుల్లా), మహమ్మద్ అలీ (అలియాస్ మన్సూర్) అనే ఇద్దరినీ రాయచోటిలో అరెస్ట్ చేసి చెన్నైకి తరలించారు. వీరి అరెస్ట్ అనంతరం ఏపీ పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు. నిందితుల ఇళ్లలో సోదాలు చేయగా బాంబుల తయారీకి ఉపయోగించే వైర్లు, స్విచ్‌లు, కంటైనర్లు, ఇతర రసాయనాలు బయటపడ్డాయి. వీటితో పాటు ప్రధాన నగరాల మ్యాప్‌లు, రైల్వే ట్రాక్ రూట్లకు సంబంధించిన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. లభించిన సామాగ్రితో దాదాపు 30–40 చిన్న బాంబులు లేదా 10 భారీ బాంబులు తయారు చేయవచ్చని నిపుణులు ప్రాథమికంగా అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు. నిందితులిద్దరూ 1999 కోయంబత్తూరు, 2013 బెంగళూరు మల్లేశ్వరం బాంబు పేలుళ్ల కేసుల్లో ప్రధాన సూత్రధారులుగా ఉన్నట్లు గుర్తించారు. సుమారు 20–30 ఏళ్లుగా వీరు రాయచోటిలో మారుపేర్లతో స్థిరపడి, స్థానికులకు ఎలాంటి అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డారు. పోలీసుల సోదాలను అడ్డుకున్నందుకు నిందితుల భార్యలను కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం చెన్నై జైలులో ఉన్న ప్రధాన నిందితులిద్దరినీ పీటీ వారెంట్‌పై త్వరలో రాయచోటికి తీసుకొచ్చి విచారించనున్నట్లు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. ఈ విచారణ ద్వారా వీరికి స్థానికంగా ఎవరెవరు సహకరించారు, ఆర్థిక మూలాలు ఏమిటి, వీరి భవిష్యత్ ప్రణాళికలు ఏంటి అనే పూర్తి వివరాలు రాబడతామని పోలీసులు పేర్కొన్నారు.

# కేసీఆర్ ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల

తెలంగాణ, ఆకాంక్ష : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర అస్వస్థతతో గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యుల బృందం ఒక అధికారిక హెల్త్ బులిటెన్‌ను విడుదల చేసింది. బులిటెన్ ప్రకారం.. కేసీఆర్ తీవ్ర జ్వరంతో ఆసుపత్రికి వచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. ఆయనకు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరిగాయని (హై బ్లడ్ షుగర్), అలాగే సోడియం స్థాయిలు గణనీయంగా పడిపోయాయని (తక్కువ సోడియం లెవెల్స్) నిర్ధారించారు.

### ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, నిరంతర పర్యవేక్షణ..

వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసీఆర్‌కు నిర్వహించిన మిగిలిన అన్ని వైద్య పరీక్షల నివేదికలు సాధారణంగానే ఉన్నాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ, డయాబెటిస్‌ను నియంత్రణలోకి తీసుకురావడానికి.. శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేయడానికి ఆయనను క్లోజ్ అబ్జర్వేషన్‌లో ఉంచి, నిరంతరం చికిత్స అందిస్తున్నారు. ఆయన వయసు, గతంలో ఎదుర్కొన్న తుంటి గాయం వంటి ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వైద్యులు అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, అలాగే సంతోష్ రావు వంటి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లారు. కేసీఆర్ అస్వస్థత వార్త తెలిసిన వెంటనే.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు, అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసీఆర్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని సీఎం రేవంత్ రెడ్డి వైద్యులకు సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అంతేకాకుండా.. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరారు. గత ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటి నుంచి కేసీఆర్ ప్రజా జీవితంలో అంతగా చురుకుగా కనిపించడం లేదు. ఆయన గతంలో ప్రదర్శించిన దూకుడు, ఉత్సాహం ప్రస్తుతం తగ్గింది. ఇటీవల వరంగల్‌లో జరిగిన పార్టీ బహిరంగ సభలోనూ ఆయన ప్రసంగం పార్టీ శ్రేణుల్లో మునుపటి ఉత్సాహాన్ని నింపలేకపోయింది. ఇటీవల జరిగిన పరిణామాలు ఆయనను ఎన్నో ఇబ్బందులకు గురిచేశాయి. అంతేకాకుండా, కేసీఆర్ డ్రీమ్ ప్రాజెక్టుగా భావించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై వస్తున్న తీవ్ర అవినీతి ఆరోపణలు, ప్రాజెక్టులోని కొన్ని భాగాలకు ఇటీవల సంభవించిన నష్టం వంటి అంశాలు ఆయనకు మరింత మానసిక భారాన్ని చేకూర్చాయి. దీనిపై న్యాయ విచారణలు జరుగుతుండటం, ప్రజల్లో దీనిపై పెరిగిన వ్యతిరేకత ఆయన ప్రతిష్టను దెబ్బతీశాయి. గతంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు కూడా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు హాజరయ్యారు. ఈ పరిణామాలు, అధికారం కోల్పోయిన తర్వాత ఎదురయ్యే సవాళ్లు, కేసుల భయం, పార్టీని తిరిగి నిలబెట్టుకోవాల్సిన బాధ్యత, గత ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వస్తున్న విమర్శలు వంటివన్నీ కేసీఆర్ ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఆయన త్వరగా కోలుకోవాలని తన పార్టీ కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు

# సర్పంచ్,ఎం.పి.టి.సి ఎన్నికలు:సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

సీపీఎం నేతలు కోరారు .కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది. అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరఫున అయినా అమలు చేయాలని భావిస్తోంది. అందుకు కసరత్తు సైతం మ్మొదలుపెట్టింది. ఇక ఇటీవల హైకోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగవంతం అయింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సమరానికి సిద్ధమవుతున్నారు.



# తెలంగాణలో జోరుగా వానలు

తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, భూపాలపల్లి, ఖమ్మం, మెదక్ జిల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఈ మేరకు ఆయా జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. రేపు (జూలై 4) కూడా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షపు జల్లులు కొనసాగే అవకాశం ఉందని %×వీణ% తెలిపింది. రుతుపవన ద్రోణి ప్రస్తుతం చురుకుగా ఉన్నందున రాబోయే 24 నుండి 48 గంటల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలిచిపోయే అవకాశం ఉన్నందున ప్రయాణాల్లో జాగ్రత్త వహించాలని కోరారు. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు మళ్ళీ పుంజుకుంటున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి దీనికి ప్రధాన కారణం. జూన్ నెలలో వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం జూలైలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలోని మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి. నేడు, రేపు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ గురి తప్పింది

వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. 'ఏ కర్మ అయితే మనం ఇక్కడ చేస్తామో, ఆ ఫలితాన్ని కూడా మనమే ఇక్కడే అనుభవించాల్సి ఉంటుంది' ఈ మాటలు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిన వ్యాఖ్యలు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఐపీఎస్ అధికారి తన పదవికి రాజీనామా చేసిన పరిణామాలను ప్రస్తావిస్తూ.. తెలంగాణలో పోలీసులు, అధికారుల తీరుపై ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల ఆదేశాలతో పోలీసులు నిర్దోషులపై అక్రమ కేసులు పెట్టి, వారిని రాజకీయంగా వేధిస్తే, అది వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకున్నట్లేనని దాసోజ్ శ్రవణ్ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా చేస్తూ డీజీపీకి లేఖ పంపారు. వ్యక్తిగత కారణాల వల్లనే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఎలాంటి ఒత్తిళ్లూ లేవని ఆయన స్పష్టం చేసినప్పటికీ.. ఈ రాజీనామా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. గతంలో కడప, కృష్ణా, ప్రకాశం జిల్లాల ఎస్పీగా పనిచేసిన కౌశల్, రాజీనామా చేసే సమయానికి డీజీపీ కార్యాలయంలో ఎస్పీగా ఉన్నారు. అయితే, దాసోజ్ శ్రవణ్ మాత్రం ఈ రాజీనామాను రాజకీయ ఒత్తిళ్ల ఫలితంగానే చూస్తున్నారు. ఏపీలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ చర్యలు భవిష్యత్తులో ఏర్పడే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఒక మార్గాన్ని చూపుతాయని ఆయన వ్యాఖ్యానించారు.



### హెచ్చరికల వెనుక కారణాలు

దాసోజ్ శ్రవణ్ ఈ వ్యాఖ్యలు చేయడానికి ప్రధాన కారణం, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో సంబంధం ఉన్న కొందరు అధికారులు, కార్యకర్తలపై జరుగుతున్న 'వేధింపులు'. ముఖ్యంగా.. టీ న్యూస్ కార్యాలయంలో పోలీసుల విచారణ వీడియోలు సీఎం ఛానెల్‌కు ఎలా లీక్ అయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఇది చట్టబద్ధమైన చర్య కాదని, రాజకీయ కుతంత్రానికి సంకేతమని దాసోజ్ శ్రవణ్ ఆరోపించారు. సీఎం చెప్పాడని.. మంత్రి ఆదేశించాడని అరాచకం సృష్టిస్తే, మూడేళ్ల తర్వాత అదే అధికారులు, పోలీసులు కూడా రాజీనామా చేసే దుస్థితి వస్తుందన్నారు. పోలీసులు, అధికారులు రాజ్యాంగానికి మాత్రమే విధేయులు కావాలి కానీ, ఏ రాజకీయ నాయకుడికి లేదా పార్టీకి బానిసలు కారు అని దాసోజ్ శ్రవణ్ పునరుద్ఘాటించారు. బ్లూ బుక్, సర్వీస్ కండక్ట్ రూల్స్ వంటివి చట్టపరంగా వారి రక్షణ కోసమే రూపొందించబడ్డాయని, అవి ప్రజాసేవకులుగా వారి పాత్రను నిబద్ధతతో నిర్వహించడానికి ఉద్దేశించినవని ఆయన గుర్తుచేశారు. ఈ నియమాలను తుంగలో తొక్కి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే, అందుకు వారే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. బాధ్యతతో, రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. లేకపోతే.. ప్రస్తుతం ఇతరుల చరిత్రలో చూస్తున్న దుర్మార్గ గాథలు రేపు వారి పేర్లతోనే నిలిచిపోతాయని తీవ్రంగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో, పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉండగా.. ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ తన పదవికి వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశానని ప్రకటించినప్పటికీ.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్ వ్యాఖ్యలు దీనిపై భిన్నమైన భావాన్ని ఆవిష్కరించాయి. శ్రవణ్ మాటల సారాంశం పరిశీలిస్తే.. కౌశల్ రాజీనామా వెనుక కేవలం వ్యక్తిగత కారణాలు మాత్రమే కాకుండా, గత ప్రభుత్వ హయాంలో (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో) ఆయన పనితీరు కూడా ఒక అంశంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. శ్రవణ్ వ్యాఖ్యల ప్రకారం.. కౌశల్ తన అధికార పరిధిని దాటి, అప్పటి జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని, ముఖ్యంగా ప్రతిపక్షాలపై ప్రతీకార దాడులు లేదా అక్రమ కేసుల విషయంలో అతిగా ప్రవర్తించి ఉండవచ్చని సూచిస్తున్నాయి. సాధారణంగా.. ఐపీఎస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, రాజ్యాంగానికి మాత్రమే విధేయులై ఉండాలని శ్రవణ్ చెప్పారు. ఈ నేపథ్యంలో.. కౌశల్ రాజీనామాను ఆయన రాజకీయ ఒత్తిళ్ల ఫలితంగానే, లేదా గతంలో చేసిన చర్యలకు ఇప్పుడు తలెత్తుతున్న పరిణామాలకు బాధ్యత వహించాల్సి వస్తుందనే భయంతో తీసుకున్న నిర్ణయంగా శ్రవణ్ భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు

**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** విదేశాల్లో మెడికల్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయిస్తారా అని చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. ఎన్ఎంసీ ) గైడ్‌లైన్స్ ప్రకారం వాళ్లంతా ఇక్కడ ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణులైన తరువాత, ఇక్కడే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసినా, ఎందుకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వడం లేదు అని నిలదీశారు. ఇది కేవలం ఒక ఫార్మాలిటీ అయినా, ఇది ఇవ్వకుండా ఎందుకు వేధిస్తున్నారు? ఇదేనా మీ పరిపాలన? మీరు చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే వారిపై పోలీసులతో దాడులు చేయిస్తారా అని ప్రశ్నించారు. గడిచిన ఏడాది కాలంగా వారిపై వివక్ష చూపుతూ, ఇంటర్న్‌షిప్ పేరుతో దీర్ఘకాలం వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేలా, ఉద్దేశ పూర్వకంగా వీరికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలని తల్లిదండ్రులు



అప్పులు చేసి, ఆస్తులు అమ్మి విదేశాలకు పంపిస్తే, ఆ పిల్లలు కష్టపడి చదువుకుని కోర్సులు పూర్తిచేశారు. అలాంటి వారిని అంటరాని వారిగాచూస్తూ, వారి కెరీర్‌ను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం? వారిని నిరుత్సాహపరచాలన్నది మీ ప్లాన్‌లో భాగం కాదా అని నిలదీశారు. డాక్టర్లు కావాలనుకుంటున్న పిల్లలు విదేశాలకు వెళ్లి చదువుకునే ఇబ్బందుల్లేకుండా, ఇక్కడే, మన రాష్ట్రంలోనే, ప్రభుత్వరంగంలో 17 కాలేజీలను, వాటిద్వారా 2,550 సీట్లను తీసుకు వచ్చేలా మా ప్రభుత్వం పనులు చేసి, అందులో ఐదు కాలేజీలను ప్రారంభించిందని వైఎస్ జగన్ గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలను కూడా పూర్తిచేసే స్థాయికి తీసుకువెళ్తే, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా అడ్డుకున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సీట్లు కేటాయిస్తే, వాటిని వద్దు అన్న ప్రభుత్వం, దేశ చరిత్రలో మీది మాత్రమే కాదా అని మండిపడ్డారు. మీ అవినీతి కోసం స్కామ్‌లు చేస్తూ ఆ కాలేజీలను ప్రయివేటీకరించే కుట్ర చేస్తున్నారరని ఆగ్రహంవ్యక్తం చేశారు. పులివెందుల మెడికల్ కాలేజీకి ఎన్ఎంసీ కేటాయించిన సీట్లను కూడా వద్దు అంటూ తిరిగి లేఖ రాసి, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు దేశం కాని దేశం వెళ్లి అక్కడ ఖర్చులు తగ్గించుకుని, కష్టపడి కోర్సులు పూర్తిచేసి వస్తే, వారికి పీఆర్ నంబర్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. పైగా అడిగితే పోలీస్ స్టేషన్‌లో వేశారు. తల్లిదండ్రులపైనా, విద్యార్థులపైనా ఇంత పగ ఎందుకు చంద్రబాబూ అని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ఎన్ఎంసీ గైడ్‌లైన్స్ ప్రకారం ఎఫ్ఎంజీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వీరికి వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎయిర్ ఇండియా విమానాల్లో ఆందోళన కలిగిస్తున్న సాంకేతిక సమస్యలు




**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** టాటా గ్రూప్ ఆధీనంలో నడుస్తున్న దేశీయ ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా విమానాల్లో సాంకేతిక సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఈ సమస్యలు మరింత తీవ్రతరమయ్యాయి. తాజాగా అమెరికా వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని వియన్నా లో నిలిపివేయాల్సి వచ్చింది.డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన %ూ×%103 విమానం జులై 2న ఢిల్లీ నుంచి వాషింగ్టన్ డీసీకి బయల్దేరింది. మార్గం మధ్యలో ఇంధనం నింపుకునేందుకు వియన్నాలో ఆగింది. స్టాప్‌ఓవర్ సమయంలో సాధారణ తనిఖీల్లో నిర్వహణ సమస్య తలెత్తింది. దీంతో ముందు జాగ్రత్తగా విమాన ప్రయాణాన్ని అధికారులు రద్దు చేయాల్సి వచ్చింది. ప్రయాణికులకు అక్కడే హోటల్ వసతి కల్పించినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి ఒకరు తెలిపారు. ఆ తర్వాత వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు విమానంలో సాంకేతిక సమస్య కారణంగా వాషింగ్టన్ నుంచి వియన్నా మీదుగా ఢిల్లీకి రావాల్సిన %ూ×%104 విమాన సేవలపై తీవ్ర ప్రభావం పడింది. ఆ సర్వీసును కూడా అధికారులు రద్దు చేశారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులకు పూర్తి వాపస్ అందిస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.కాగా, గతనెల 12న డ్రీమ్‌లైనర్ రకానికి చెందిన ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్‌లో కుప్పకూలిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయల్దేరి విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఓ బిల్డింగ్‌పై కుప్పకూలిపోయింది. ఈ దుర్ఘటనలో దాదాపు 272 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ఈ ఏడాది ఎప్పుడూ లేని దిగుబడి వచ్చింది :సిఎం చంద్రబాబు

**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** ఈ ఏడాది ఎప్పుడూ లేని దిగుబడి వచ్చిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం తమది అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుప్పంలో మీడియాతో మాట్లాడుతూ..ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని, ఏ పంట పండిస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఇంటర్నేషనల్ మార్కెటింగ్ పై చర్చిస్తున్నామని, మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటలసాగు చేయాలి అని రైతులకు సూచించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయని అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికెళ్తున్నాం అని తెలియజేశారు. ఏమి చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ఏనాడైనా రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారా? అని గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాయసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చామని, మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడి ఇస్తున్నామని పేర్కొన్నారు. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నామని చెప్పారు. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లమని చెబుతున్నామని, అయితే ఒక్కోసారి వాణిజ్య పంటల్లో తక్కువ రేట్లు కూడా వస్తాయని అన్నారు. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నామని, ప్రభుత్వం ఒక్క ఆడబిడ్డకే అమ్మఒడి ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఎంతమంది



పిల్లలు ఉన్నా తాము తల్లికి వందనం ఇస్తున్నామని, అర్హులు ఎంతమంది ఉన్నా పింఛన్లు అందిస్తున్నామని అన్నారు. తాను ఎక్కడికెళ్లినా భూముల విషయంలోనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని, లింక్ డాక్యుమెంట్లు లేకుండా చేయడం వల్ల జవాబుదారీతనం లేకుండా పోయిందని గత ప్రభుత్వాన్ని చంద్రబాబు విమర్శించారు.

# ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో ముగిసిన కొండా దంపతుల భేటీ.



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** నిబంధనల ప్రకారమే తాను పని చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ తెలిపారు. తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని అన్నారు. ఇంచార్జీ మీనాక్షి నటరాజన్‌తో కొండా దంపతుల భేటీ ముగిసింది. తమపై వచ్చిన ఆరోపణలపై కొండా దంపతులు వివరణ ఇచ్చారు. మీనాక్షి నటరాజన్‌ను అన్నీ వివరించామని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌ను ప్రధాని చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రేవంత్‌ను మరో పదేళ్లు సిఎంగా చూడాలనుకుంటున్నామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ జరుగుతున్న రాజకీయాల విషయంలో ఎవరికీ భయపడేది లేదని పేర్కొన్నారు. మంత్రిగా తాను ఇప్పటి వరకు ఎలాంటి తప్పులు చేయలేదని, తన మంత్రి పదవిపై ఎవరు మాట్లాడినా తాను స్పందించానని కొండా సురేఖ తెలియజేశారు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం అని చెప్పారు. తన కూతురికి తమ ఆలోచనలు వంశపారపర్యంగా రావడంలో తప్పులేదని, సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం అని కొండా సురేఖ పేర్కొన్నారు. మా కూతురు పరకాలలో పోటీచేసే విషయం తమకు తెలియదన్నారు. ఎవరి ఆలోచనలు వారికి ఉంటాయని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్నారు.

# జూలై 5న బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా రాంచందర్ రావు బాధ్యతలు స్వీకరణ



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ రాంచందర్ రావు ఎన్నికైన తర్వాత జూలై 5 తేదీన బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారు.మొదటగా జులై 5 తేదీ ఉదయం 9 గంటలకు అసెంబ్లీ దగ్గర్లో ఉన్న గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తారు.తర్వాత ఉదయం 10 గంటలకు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, బిజెపి రాష్ట్ర పదాధికారులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారు.అనంతరం 11 గంటలకు భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు

# హ్యామ్ రోడ్లను ఫైనల్... త్వరలోనే టెండర్లు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** హ్యామ్ రోడ్లను ఫైనల్ చేశామని.. త్వరలోనే టెండర్లు పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఎర్రమంజిల్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో హ్యామ్ రోడ్ల ప్యాకేజీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఆగస్టు నెలాఖరు వరకు అగ్రిమెంట్ పూర్తి చేస్తామన్నారు. సెప్టెంబర్‌లో పనులు మొదలు పెడతామని వెల్లడించారు. హ్యామ్ రోడ్లతో రాష్ట్ర రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల్లో హ్యామ్ మోడలల్లో రోడ్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.గత ప్రభుత్వం 42 బ్రిడ్జలను అప్రూవల్ లేక వదిలేసిందన్నారు. ఆర్ అండ్ బీలో ఎలాంటి వివాదాలు లేకుండా పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు.

# దలైలామా వారసుడి ఎంపికలో చైనా జోక్యం చేసుకోవడాన్ని తప్పుపట్టిన భారత ప్రభుత్వం



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** టిబెటన్ బౌద్ధమత గురువు దలైలామా వారసుడి ఎంపికలో చైనా జోక్యం చేసుకోవడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. మేము ఆమోదించిన వ్యక్తే ఆయన తదుపరి వారసుడిగా ఉంటాడని బీజింగ్ వాదిస్తుండటంపై గురువారం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఘాటుగా స్పందించారు. చైనా జోక్యాన్ని ఖండిస్తూ టిబెటన్ ఆధ్యాత్మిక సంప్రదాయాలు వారి అంతర్గత విషయమని పేర్కొన్నారు. తన వారసుడు ఎవరని నిర్ణయించుకునే హక్కు కేవలం దలైలామాకు మాత్రమే ఉంటుందని.. మరెవరికీ లేదని ఓ అధికారిక ప్రకటనలో స్పష్టం చేశారు.15వ దలైలామాను బీజింగ్ ఎంపిక చేస్తుందని చైనా ప్రకటించడంపై భారతదేశం గురువారం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడికి మాత్రమే తన వారసుడిని నిర్ణయించే అధికారం ఉంటుందని పేర్కొంది. 'దలైలామా స్థానం కేవలం టిబెటన్లకు మాత్రమే కాక ప్రపంచవ్యాప్తంగా ఆయన అనుసరిస్తున్న లక్షలాది మందికి అతిముఖ్యమైన విషయం. తన వారసుడిని ఎంచుకునే నిర్ణయం దలైలామాదే' అని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు.

# తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం వద్ద భారీ అగ్నిప్రమాదం



**తిరుపతి(ఆకాంక్ష న్యూస్) :** తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం వద్ద పెను ప్రమాదం తప్పింది. ఆలయం సమీపంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గుడి ముందుభాగంలో ఉన్న ఓ షాపులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షాప్ మొత్తం విస్తరించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఈ క్రమంలో ఆలయం ముందున్న చలువ పందిళ్లకు మంటలు అంటుకున్నాయి. రెండు షాపులు గద్ధమయ్యాయి.భారీగా మంటలు ఎగసి పడటంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపుచేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు అంటుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# బౌద్ధ సంప్రదాయం ప్రకారమే కొత్త దలైలామా ఎంపిక



**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్)** : కొత్త దలైలామాను ఎన్నుకుంటామని చేసిన చైనా చేసిన వ్యాఖ్యలపై 14వ టిబెటన్ బౌద్ధ ఆధ్యాత్మిక గురువు దలైలామా టెన్జిన్ గ్యాట్సో అలియాస్ లామా థోండుప్ కీలక వ్యాఖ్యలు చేశారు. 15వ దలైలామా ఎంపిక 600 సంవత్సరాల పురాతన బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తన ట్రస్ట్ గాడెన్ ఫోడ్రాంగ్ తీసుకుంటుందని.. ఇందులో చైనా పాత్ర ఏం ఉండదని స్పష్టం చేశారు. దలైలామా 90వ పుట్టినరోజు నాలుగు రోజుల ముందు ప్రారంభమైన టిబెటన్ ఆధ్యాత్మిక కార్యక్రమంలో దలైలామా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలో చైనాతో కొత్త ఘర్షణలకు దారి తీసినట్లుగా పేర్కొంటున్నారు.

### జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదు..

దలైలామా విడుదల చేసిన ఓ ప్రకటనలో బౌద్ధ సంప్రదాయాల ఆధారంగా తదుపరి దలైలామాను గుర్తించే హక్కు గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్‌కు మాత్రమే ఉందని అన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకునే హక్కు మరెవరికీ లేదని స్పష్టం చేశారు. దలైలామా సంస్థను కొనసాగించాలని ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న టిబెటన్లు, టిబెటన్ బౌద్ధుల నుంచి నాకు వివిధ మార్గాల ద్వారా సందేశాలు వచ్చాయని.. దలైలామా సంస్థను కొనసాగించాలని తాను ధ్రువీకరిస్తున్నానన్నారు. తన తర్వాత దలైలామా సంస్థ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్ టిబెటన్ బౌద్ధ సంప్రదాయాల అధిపతులు, దలైలామాల వంశానికి సమగ్రంగా అనుసంధానించబడిన, ప్రమాణం చేసిన నమ్మకమైన ధర్మ పరిరక్షకులను సంప్రదిస్తుందని చెప్పారు. ఇది సంప్రదాయం.. ప్రకారం శోధన, గుర్తింపు ప్రక్రియను పూర్తి చేస్తుందని తెలిపారు.

### చైనాలో జన్మించిన వ్యక్తి వారసుడు కాలేడు

దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని అన్నారు. బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరినైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు జూన్ 30న ధర్మశాల సమీపంలోని మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్లగ్‌ఖాంగ్‌లో ప్రారంభమయ్యాయి. అదే సమయంలో లామా థోండప్‌ను వేర్పాటువాదిగా భావించే చైనా, శతాబ్దాల నాటి ఆచారం ద్వారా బీజింగ్ వారసుడి గుర్తింపును ఆమోదిస్తుందని చెప్పింది. టిబెటన్ సంప్రదాయంలో, ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక పిల్లల శరీరంలో పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. దలైలామా వెబ్‌సైట్ ప్రకారం.. జూలై 6, 1935న ప్రస్తుత క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో లామో థోండప్‌గా జన్మించిన 14వ దలైలామా. రెండేళ్ల వయసులో అలాంటి పునర్జన్మలలో ఒకరని గుర్తించారు.

### మా నిర్ణయం చెల్లుబాటు అవుతుంది: చైనా

చైనా దలైలామా వారసత్వ ప్రణాళికను తిరస్కరించింది. ఏదైనా భావి వారసుడికి తమ ఆమోదం ఉండాల్సిందేనని చెబుతున్నది. ఇది చైనా పాలక కమ్యూనిస్ట్ పార్టీతో టిబెటన్ బౌద్ధమతానికి దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం కొత్త అధ్యయంగా మారబోతున్నది. దలైలామా వారసుడు మతపరమైన సంప్రదాయాలు, చట్టాలకు అనుగుణంగా దేశీయ గుర్తింపు, బంగారు కలశం ప్రక్రియ, చైనా ప్రభుత్వ ఆమోదం సూత్రాలను అనుసరించాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు. 1959లో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్న తర్వాత.. టిబెటన్ల పెద్ద సమూహంతో కలిసి భారత్‌ను ఆశ్రయించి దలైలామా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. దలైలామా అప్పటి నుంచి ధర్మశాలను తన నివాసంగా చేసుకున్నారు. ఇది బీజింగ్‌కు మింగుడుపడని అంశంగా మారింది. ఆయన ఉనికి చైనా, భారత్ మధ్య వివాదంగా మిగిలిపోయింది. టిబెటన్ స్వయంప్రతిపత్తి కోసం పోరాటం ఆయన వారసుడు సైతం కొనసాగించాల్సిన పరిస్థితి ఉన్నది. అయితే వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు.

### చైనాను ఎప్పటికీ అంగీకరించదు..

టిబెట్ ప్రజలు చైనా ఎంచుకునే వారసుడిని అంగీకరించరని టిబెట్ అధ్యోడు పెన్పా షెరింగ్ సిక్యోంగ్ అన్నారు. టిబెట్ లోపల, వెలుపల ఉన్న టిబెటన్లు జాతీయ ఐక్యతను కాపాడుకోవడానికి, దలైలామా గొప్ప కోరికలు, ఆకాంక్షలు ఆకాంక్షలను నెరవేర్చడానికి హృదయపూర్వకంగా సహకరించాలని ప్రతిజ్ఞ చేశారని ఆయన అన్నారు. టిబెటన్ భాష, మతాన్ని లక్ష్యంగా చేసుకుని టిబెటన్ గుర్తింపును తుడిచిపెట్టడానికి చైనా ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, దీన్ని అంగీకరించబోమని ఆయన అన్నారు. బహిష్కృత టిబెటన్లకు సహాయంలో కోతను అమెరికా ఉపసంహరించుకుందని టిబెటన్ ప్రభుత్వం తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం, విద్య వంటి ప్రాజెక్టులకు 7 మిలియన్ డాలర్ల సహాయం ఇవ్వాలని నిర్ణయించారు. జనవరిలో అధికారంలోకి వచ్చిన వెంటనే, ట్రంప్ పరిపాలన అమెరికా ఫస్ట్ ప్రచారం కింద టిబెట్‌కు విదేశీ సహాయాన్ని తగ్గించడం మొదలుపెట్టింది.

# పాడేరు గవర్నమెంట్ మెడికల్ కళాశాలలను సందర్శించిన చైర్మన్ చిల్లపల్లి నివాసరావు











**అల్లూరి జిల్లా పాడేరు ప్రజాగర్జన న్యూస్ రిపోర్టర్ జులై 3 :** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం పత్రిక ప్రకటన: వివరాల్లోకి వెళితే...ముందుగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య, మరియు జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలికారు...అనంతరం,మోదకొండమ్మ తల్లి దర్శనం చేసుకోవడం జరిగింది.. డా! వంపూరు. గంగులయ్య, పూలబుకే, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.. అనంతరం మెడికల్ డిపార్ట్మెంట్ వారు గిరిజన ఇలవేల్పు, మోదకొండమ్మ తల్లి చిత్రపటాన్ని బహుమతిగా ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు..రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీల్లో భాగంగా పాడేరుకు మెడికల్ కళాశాల కేటాయించిన విషయం విదితమే మెడికల్ కళాశాల నిర్మాణం ప్రారంభం అయినప్పటికీ పూర్తి స్థాయి నిర్మాణం జరగలేదు ఆ కారణంగా వసతులు కానీ అందుకు కావలసిన పరికరాలు కాని పూర్తి కానీ కారణంగా ఒక్క బ్యాచ్ తోనే నడుస్తున్న మెడికల్ కళాశాలలకు పూర్తికాని అంశాలు వాటి స్థితిగతులు పరిశీలించటం జరిగింది. అందుబాటులో ఉన్న సదుపాయాల పరిశీలన, వైద్య విభాగాల అధిపతులతో సమీక్ష అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సందర్శించారు, వివిధ విభాగాలను సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.. మెడికల్ కళాశాల క్లాస్ రూమ్లు, మెడికల్ ల్యాబ్, హాస్టల్ వసతి తదితర వాటిని తనిఖీ చేశారు.. అక్టోబర్ నాటికి పూర్తవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.. వైద్య కళాశాలలో ఫిజియాలజీ, అనాటమి, హేమాటలజి, ల్యాబులు, లైబ్రరీ, లెక్చర్ హాల్ ఇతర విభాగాలను సందర్శించారు.. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా మెడికల్ కళాశాల సుపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు.. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీగా అందుబాటులో ఉన్న సౌకర్యాలు ఇంకనూ కొత్తగా సమకుర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి మెడికల్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు, వివరాలు అడిగి తెలుసుకున్నారు.. మెడికల్ కళాశాలకు మార్గదర్శకాలకు అనుగుణంగా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు.. ఈ మేరకు కొత్తగా ఏయే సదుపాయాలు వైద్య పరికరాలు, యంత్రాలు అవసరం అన్నది గుర్తిస్తూ సమగ్ర నివేదిక సమర్పించాలని మెడికల్ కళాశాల సుపరింటెండెంట్ వారికి ఆదేశించారు.. ఈ నివేదిక అనుసరిస్తూ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు..ఆసుపత్రి, మెడికల్ కాలేజీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తేవాలని సూచించారు.. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా కృషి చేస్తుందని అన్నారు... కూటమి ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రజలకు సంతృప్తికరంగా వైద్య సేవలు అందించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు...అన్ని విభాగాల పనితీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, వైద్య సేవల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.. తాను క్రమం తప్పకుండా మెడికల్ కాలేజ్ ను తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.. అల్లూరి సీతారామరాజు జిల్లా మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో అందించనున్న అధునాతన వైద్య సేవల గురించి ప్రజలకు తెలిసేలా చూడాలని తద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు పట్ల ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని సూచించారు.. వైద్య కళాశాలలో జాతీయ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తద్వారా అనుమతుల మంజూరిలో ఇబ్బందులకు ఆస్కారం ఉండదని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచించారు... వైద్య విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా ప్రొఫెసర్ లు అసిస్టెంట్ అసోషియెట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది ఉండాలన్నారు.. ఆయా విభాగాలలో ఖాళీలు ఉంటే వాటి వివరాలను సమర్పించాలని కళాశాల సిబ్బందికి సూచించారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా ఉపాధ్యక్షురాలు,కిట్లంగి. పద్మ, జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల. దివ్యలత, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొర్ర కమల్ హాసన్, ఐటీ టీమ్ కో- ఆర్డినేటర్ సీ. హెచ్. అనిల్ కుమార్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి. మురళీ కృష్ణ,టౌన్ ప్రెసిడెంట్ మజ్జి. నగేష్,కార్యనిర్వహణ సభ్యులు వంపూరు. సురేష్, పాడేరు మండల నాయకులు మజ్జి సత్యనారాయణ, కుంచె. దేవేంద్ర ప్రసాద్, అయ్యప్ప పాత్రుడు, వంపూరు రమేష్, ఈశ్వర్, సత్తిబాబు, ఎన్. సిసి. కాంట్రాక్టు సిబ్బంది మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కొత్త న్యాయమూర్తులు

**ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైకోర్టులలో కొత్త న్యాయమూర్తుల నియామకానికి మార్గం సుగమమైంది. ఇరు రాష్ట్రాల హైకోర్టులకు కలిపి మొత్తం ఐదుగురు కొత్త జడ్జీల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ మేరకు భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది వివరాల్లోకి వెళితే, తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను కొలీజియం ప్రతిపాదించింది. వీరిలో సుద్దాల చలపతిరావు, గాడి ప్రవీణ్ కుమార్, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహిద్దీన్ ఉన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా తుహిన్ కుమార్ పేరును సిఫారసు చేయడం జరిగింది. జూన్ 2వ తేదీన జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను ఖరారు చేసి, వారి నియామకం కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసులను పంపింది. కేంద్రం ఆమోదం తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులతో వీరి నియామకాలు అధికారికంగా ఖరారు కానున్నాయి.

# జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిని సోషల్ మీడియాలో ట్రోల్ .. బెంచ్ మీదనే స్పందించిన జస్టిస్.




**అమరావతి(ఆకాంక్ష న్యూస్) :** ఏపీ హైకోర్ట్‌లో బెంచ్ మీదనే న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా రెంటపాల్లలో జగన్ పర్యటన సందర్భంగా ఆయన కారు కిందే పడి సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో జగన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసులను కొట్టి వేయాలంటూ మాజీ సీఎం హైకోర్టును ఆశ్రయించారు. గత వారం సింగయ్య కేసులో జగన్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతించింది. దీంతో ఈ వ్యవహారంలో జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిని సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. తాజాగా.. ఈ ట్రోల్స్‌పై బెంచ్ మీదనే స్పందించారు జస్టిస్. ఈరోజు (గురువారం) తిరుమల శ్రీవారి లడ్డు తయారీకి ఉపయోగించే కల్తీ నెయ్యి కేసులో నిందితులకు బెయిల్ ఇచ్చిన తరువాత న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నన్ను గత రెండు రోజులు నుంచి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. సారీ స్టేట్ ఆఫ్ అఫైర్స్' అంటూ వ్యాఖ్యానించారు. ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో నిందితులకు బెయిల్ ఉత్తర్వులు కూడా ట్రోల్స్‌కు బాగా పనికి వస్తాయంటూ జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి కామెంట్స్ చేశారు. అలాగే వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బెయిల్ కేసులను వచ్చే మంగళవారానికి న్యాయమూర్తి వాయిదా వేశారు. అంతేకాకుండా తన ముందున్న బెయిల్ కేసుల అన్నీ వచ్చే వారం వేరే బెంచ్ ముందు చూసుకోవాలని జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# ప్రమాద బీమా పాలసీపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు




**న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) :** ప్రమాద బీమా పాలసీపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన ప్రమాదంలో మరణించిన వారికి బీమా కంపెనీలు పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే..2014 జూన్ 18న కర్ణాటకలోని మల్లసంద్ర గ్రామానికి చెందిన ఎన్ఎస్ రవీష్ తన కుటుంబంతో కలిసి కారులో ప్రయాణిస్తున్నాడు. ఆ సమయంలో మలనహళ్లి సమీపంలో అతివేగం కారణంగా వాహనం అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రవీష్ అక్కడికక్కడే మరణించాడు. రవీష్ భార్య, కొడుకు, తల్లిదండ్రులు కలిసి రూ. 80 లక్షల బీమా పరిహారం కోరారు. అయితే, పోలీసులు దాఖలు చేసిన చార్జ్‌షీటులో అతను నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. దీనిపై మోటార్ యాక్సిడెంట్ ట్రిబ్యునల్ కూడా కుటుంబానికి పరిహారం ఇవ్వడానికి నిరాకరించింది. తర్వాత, వారు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. టైరు పేలినందువల్లే ప్రమాదం జరిగిందని తమ వాదనలు వినిపించారు. కానీ నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్టు ఆధారాలు ఉండడంతో వారి వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసు చివరకు సుప్రీంకోర్టుకు వెళ్లింది. జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ ఆర్ మహాదేవన్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించి.. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు బీమా డబ్బులు రావని పేర్కొంది. బీమా చేసినా కూడా జరిగిన ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణం అయితే సదరు కంపెనీలు బీమా డబ్బులు చెల్లించనక్కర్లేదని కోర్టు స్పష్టం చేసింది. వాహనం నడిపేటప్పుడు బాధ్యతతో వ్యవహరించకపోతే.. ప్రమాదాలే కాకుండా బీమా ప్రయోజనాలూ కోల్పోవాల్సి వస్తుందని వివరించింది.

# గడువు తీరితే వీసా పొడిగింపునకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే!



**వాషింగ్టన్(ఆకాంక్ష న్యూస్) :** అమెరికాలోని విదేశీ విద్యార్థులకు మరో ఎదురుదెబ్బ తగలనున్నది. అంతర్జాతీయ విద్యార్థులు, సందర్శకులు అమెరికాలో ఎంతకాలం ఉండాలో నిర్దేశించే వివాదాస్పద బిల్లును డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించింది. అక్రమ వలసదారులను తొలగించడం, అమెరికాలోని యూనివర్సిటీ క్యాంపస్‌లలో యూదులకు వ్యతిరేక ప్రచారాన్ని నిర్మూలించడంపై కఠిన వైఖరిని ట్రంప్ ప్రభుత్వం అవలంబిస్తున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన ముందుకు వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా మొదటి దఫా అధికారంలో ఉన్నపుడు 2020లో ట్రంప్ ఈ ప్రతిపాదన తీసుకువచ్చారు. ప్రస్తుతం అమలులో ఉన్న స్టూడెంట్ వీసా విధానం స్థానంలో నిర్దిష్టమైన కాలవ్యవధిని నిర్దేశించే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆయన ప్రతిపాదించారు. ఇది ఆమోదం పొందిన పక్షంలో ప్రతి విదేశీ వీసాకు ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. ప్రస్తుతం ఎఫ్-1 వీసాలు కలిగి ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, జే-ఎల్ వీసాలపై వచ్చే సందర్శకులకు డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ లభిస్తుంది. దీంతో విదేశీ విద్యార్థులు, సందర్శకులు, విదేశీ మీడియా ప్రతినిధులు ఫుల్-టైమ్ ఎన్‌రోల్‌మెంట్ ఉన్నంతవరకు అమెరికాలోనే ఉండవచ్చు. అయితే కొత్త ప్రతిపాదన అమలులోకి వస్తే వీరంతా ఒక నిర్దిష్ట కాలానికి మాత్రమే పరిమితమై అమెరికాలో ఉండవలసి ఉంటుంది. గడువు తీరిన తర్వాత వారంతా ఎప్పటికప్పుడు కొనసాగింపు కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. కాగా, అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించే భారతీయుల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లో 70 శాతం తగ్గింది.

# కూటమి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమం

# రాష్ట్రంలో అమలు అవుతుంది:ఎంపీ కేశినేని శివనాథ్

## రెండో రోజు సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్

- నందిగామ నియోజకవర్గం కంచికచర్ల లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- ఎంపీ కేశినేని శివనాథ్ కు ఘన స్వాగతం పలికిన కంచికచర్ల ప్రజలు, టిడిపి శ్రేణు



**కంచికచర్ల, ఆకాంక్ష :** వైసిపి పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రెండవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ నందిగామ నియోజకవర్గం, కంచికచర్ల మోడల్ కాలనీలో గురువారం నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్య బోస్, టిడిపి కంచికచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, టిడిపి కంచికచర్ల పట్టణ అధ్యక్షుడు వేమా వెంకటరావు నందిగామ టౌన్ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాములతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం ఎంపీ కేశినేని శివనాథ్ కి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు. మోడల్ కాలనీలో వాటర్ ట్యాంక్ లేక తాగునీటి కోసం ప్రజలు పడుతున్న ఇబ్బంది ఎంపీ కేశినేని శివనాథ్ దృష్టికి రాగా..త్వరలో వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రారంభోత్సవం చేయటానికి వస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల సంతృప్తే ముఖ్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వల్ల రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా వుందన్నారు. గత ఏడాది కాలంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా, సంక్షేమ పథకాల అమల్లో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు వున్నాయా అనే విషయాలు స్వయంగా పరిశీలించి, ఆ సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం రూపొందించారని తెలిపారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి రాగానే రూ.3 వేలుగా పెన్షన్ ను వెయ్యి రూపాయలు పెంచి నాలుగు వేలు అందిస్తున్నామని...దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద దివ్యాంగులకు పెన్షన్ రూ.6 వేలు, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు అందిస్తూ వారి కళ్లలో సీఎం చంద్రబాబు నాయుడు ఆనందం నింపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు రూ.5లకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూసివేస్తే...సీఎం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు పునరుద్ధరించినట్లు తెలిపారు. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నాడన్నారు. అలాగే మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తుండటంతో మహిళలకు ఆర్థికంగా కొంత వెసులు బాటు కలిగిందన్నారు.. తల్లికివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పదిహేను వేల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు వుంటే అంత మందికి పదిహేను వేల రూపాయల చొప్పున ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు.రాష్ట్రం లోటు బడ్జెట్ లో వున్నసంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు ఇవ్వటంతోపాటు, సూపర్ సిక్స్ పథకాలు తర్వగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని, ఇందువల్ల ఆటో డ్రైవర్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా వుండేందుకు ఆగస్టు 14వ తేదీ పదిహేను వేల రూపాయాలు ఆటో డ్రైవర్లకు అందించనున్నట్లు తెలిపారు. అలాగే నిరుద్యోగ భృతి కూడా నిరుద్యోగులకు అందించేందుకు డేటా సేకరణ పూర్తి అయిందని, మరో మూడు నెలల్లో నిరుద్యోగ భృతి అందించటానికి ప్రణాళికలు సిద్దం చేసినట్లు వెల్లడించారు. పీ 4 లింక్ ద్వారా ప్రతి నెల మహిళలకు ప్రతినెల రూ.1500 భృతి ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతు సంక్షేమం కోసం ఈ నెలాఖరులో అన్నదాత సుఖీభవ పథకం రైతులకు రూ.20 వేలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే రైతుల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యం కు 24 గంటల్లో డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ చేసిన ఘనత ఎన్డీయే కూటమి సొంతమన్నారు. ఇక మామిడి రైతులు, మిర్చి రైతులు, గిట్టుబాట ధర కల్పించటంతోపాటు, టుబాకో రైతుల నుంచి పోగాకు ప్రభుత్వమే కొనుగోలు చేసి గొడౌన్లలో పెట్టుకోవటం జరిగిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి యనగాల నూకాలమ్మ, పెండ్యాల గ్రామ సర్పంచ్ షబ్బీర్ , పెరికలపాడు గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక , టిడిపి సీనియర్ నాయకులు గుత్తా రత్నం, నన్నపనేని లక్ష్మీనారాయణ , నన్నపనేని నరసింహారావు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్ , జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నాయుని సతీష్ , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ , టి.ఎన్.ఎస్.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, జిల్లా ఐ.టి.డి.పి అధ్యక్షుడు చిరుమామిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## డిజిపి హరీష్ కుమార్ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ, ఆకాంక్ష :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తాను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపి ప్రధాన కార్యాలయంలో గురువారం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో గౌరవించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. అనంతరం ఇరువురు కాసేపు రాష్ట్రంలోని శాంతి భద్రతలపై చర్చించుకున్నారు.

## కూటమి పాలనలో ప్రశాతంగా సాగుతున్న ప్రజా జీవనం:టిడిపి నాయకులు గద్దె క్రాంతి కుమార్



**పటమట, ఆకాంక్ష :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం రాణిగారితోట 18వ డివిజన్ 199వ బూత్ పరిధిలో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి కుటుంబ వివరాలు ప్రభుత్వం ఆయా కుటుంబాలకు ఇస్తున్న పథకాలను, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్లో అప్లోడ్ చేశారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తూర్పు నియోజకవర్గంలో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారన్నారు. ప్రజల సమస్యలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సత్వరమే పరిష్కార మార్గాలు చూపుతున్నారని, ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా కూటమి నాయకులు పనులు చేస్తున్నారని గద్దె క్రాంతి తెలిపారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతోందన్నారు. రాణిగారితోటకు ప్రధాన సమస్యగా ఉన్న ట్రంక్ లైన్ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభించారని, త్వరగా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో 199 బూత్ కన్వీనర్ కొమ్మెర శ్రీనివాస్, మైలామూరి పీరుబాబు, కొక్కెర తిరుపతయ్య, వేముల వాసు తారక్, పగడాల వెంకటేశ్వర రెడ్డి, రాయవరపు అశోక్, విజయ్, మర్రి రమణ, కళ్యాణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త శుద్ధితో సంపద సృష్టికి చిత్త శుద్ధితో పనిచేయండి:జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

- ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- రూ. 10కే కిలో వర్మీ కంపోస్టును రైతులకు అందజేయండి



**విజయవాడ, ఆకాంక్ష :** దేశానికి పట్టుగొమ్మలైన పల్లెలను పరిశుభ్రతకు నెలవులుగా మార్చేందుకు, చెత్తను సర్క్యులర్ ఎకానమీకి చోదకశక్తిగా మార్చి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసే లక్ష్యంతో ఏర్పాటుచేసిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల (ఎస్‌డబ్ల్యూపీసీ)ను చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చెత్త సమస్యను సరైన విధంగా పరిష్కరించడంతో పాటు ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణతో సంపదను సృష్టించేందుకు ఎస్‌డబ్ల్యూపీసీలు ఉపయోగపడుతున్నాయన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సాకారానికి కీలకమార్గమైన తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించడం.. సేంద్రియ వ్యర్థాల నుంచి వర్మీ కంపోస్టును తయారుచేయడం ద్వారా సంపద సృష్టి జరుగుతోందన్నారు. వ్యర్థాలను సరైన విధంగా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయడంతో పాటు వర్మీ కంపోస్టును ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తులు సాధించవచ్చనే విషయంపై అవగాహన పెంపొందించాలన్నారు. జిల్లాలోని 286 గ్రామ పంచాయతీల్లో 264 షెడ్లు క్రియాశీలంగా పనిచేస్తున్నాయని.. కిలో రూ. 10కు వర్మీ కంపోస్టును రైతులకు అందజేయాలని ఆదేశించారు. బహుముఖ ప్రయోజనాలున్న టెర్రస్ కిచెన్ గార్డెన్‌లను చేపట్టేలా, వాటికి వర్మీ కంపోస్టును ఉపయోగించుకునేలా కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలతో అనుసంధానించే రహదారులు సరైన విధంగా ఉండేలా చూడాలన్నారు. వికసిత్ భారత్, సుసంపన్న, ఆరోగ్య, స్వర్ణాంధ్ర సాకారానికి స్వచ్ఛతా మార్గం కీలకమని.. ఈ నేపథ్యంలో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాల నిర్వహణలో జిల్లాను నెం. 1గా నిలిపేందుకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో ఏసుబాబు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి వెయ్యికోట్లు కేటాయింపు:యార్లగడ్డ



**గన్నవరం, ఆకాంక్ష :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వెయ్యి కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గూడవల్లి గ్రామంలో గురువారం ఉదయం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యాన్ని గురైన గ్రామాలను తమ ప్రభుత్వం అభివృద్ధి పథంలోకి తీసుకెళుతుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రైతుల వద్దనుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో సొమ్ము చెల్లించి రైతుల అవసరాలను తీర్చినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం రైతులకు బకాయి పెట్టిన ధాన్యం సొమ్ము రూ.1674 కోట్లను తమ ప్రభుత్వం చెల్లించినట్లు యార్లగడ్డ వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆయనకు మద్దతుగా నిలవాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సంవత్సర కాలంలో గన్నవరం నియోజకవర్గంలో రూ. 614కోట్లఖర్చుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు యార్లగడ్డ చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్, యూనిట్ ఇన్ ఛార్జ్ సొంగ సంతోష్ కుమార్, బి ఎలా ఏ సొంగ చంద్ర శేఖర్ బాబు, టీడీపీ నాయకులు జొన్నలగడ్డ మంగపతి, నేర్సు శ్రీకాంత్, రాజేష్ రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ మండల అధ్యక్షులు గొద్దల చిన్న రామారావు, గుడవల్లి నరసింహారావు, ముల్పూరి సాయి కళ్యాణి, దాసరి మహేష్, కోనేరు సందీప్ పరుచూరి నరేష్, చల్లగాలి సునీల్ కంచర్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.



# 'మేడ్ ఇన్ ఇండియా' సర్జికల్ రోబోట్ యాత్ర ప్రారంభం

## ఎస్ఎస్ఐ మంత్రం మొదటి దశలో రాజస్థాన్‌లో 1500 కిలోమీటర్లు




**విజయవాడ, ఆకాంక్ష :** ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో గురుగ్రామ్లోని ప్రధాన కార్యాలయం నుంచి 'మేడ్ ఇన్ ఇండియా' ఎస్ఎస్ఐ మంత్రం సర్జికల్ రోబోట్ యాత్రను ప్రారంభించింది. ఈ యాత్రను హర్యానా ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి రావ్ నర్బీర్ సింగ్ ప్రారంభించారు. దేశంలో మొదటి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ఎస్ఎస్ఐ మంత్రాను ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ రూపొందించింది. దేశంలోనే మొట్టమొదటి మొబైల్ రోబోటిక్ శస్త్రచికిత్స శిక్షణ, ప్రదర్శన యూనిట్ ను అందుబాటులోకి తెచ్చారు. ఈ వినూత్నమైన 'టెలిసర్జరీ – ఆన్ – వీల్స్' ఆధునిక సర్జికల్ సాంకేతికతను, శిక్షణా అవకాశాలను హాస్పిటల్స్, వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్తోంది. ఇది కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడమే కాకుండా, వైద్య నిపుణులకు శస్త్రచికిత్సలో నైపుణ్యం పెంచేందుకు ఒక అరుదైన అవకాశం. మొదటి దశ యాత్ర జైపూర్‌లో ఉన్న ఎస్ఎంఎస్ మెడికల్ కాలేజ్‌లో ఆరంభమైంది. ఈ సందర్భంగా వైద్య నిపుణుల కోసం ప్రత్యక్ష ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ శిక్షణ సెషన్లు నిర్వహించారు. జూలై 4వ తేదీ మధ్యాహ్నం తర్వాత ఈ యాత్ర ఎయిమ్స్ జోధ్‌పూర్కి చేరుకుంటుంది. జూలై 6 వరకు జరిగే ఆర్యూఎఫ్సీఓఎన్ సదస్సులో పాల్గొంటుంది. జూలై 6వ తేదీ సాయంత్రం, మథురాదాస్ మథుర్ మెడికల్ కాలేజ్ (జోధ్‌పూర్) వైపు కొనసాగుతుంది. జూలై 7న మరిన్ని శిక్షణ సెషన్లు నిర్వహించనుంది. ఈ రాజస్థాన్ దశ జూలై 8న అజ్మీర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజ్‌లో ప్రదర్శనతో ముగియనుంది. ఈ సందర్భంగా హర్యానా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి రావ్ నర్బీర్ సింగ్ మాట్లాడుతూ భారతదేశం సర్జికల్ రోబోటిక్స్ రంగంలో గ్లోబల్ స్థాయిలో ముందుందన్నారు. హర్యానాలోని ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ కు అద్భుత భవిష్యత్తు ఉందన్నారు. ఎస్ఎస్ఐ మంత్రం 'మేడ్ ఇన్ ఇండియా' సర్జికల్ రోబోట్ యాత్ర మన దేశ సాంకేతికత, వైద్య రంగాల్లో జరిగిన ప్రగతికి ఉదాహరణ అన్నారు. ఈ యాత్ర దేశవ్యాప్తంగా వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడమే కాకుండా, టైర్ 2, టైర్ 3 నగరాల్లోని వైద్యులకు, వైద్య సంస్థలకు అత్యాధునిక సాధనాలు, శిక్షణ అందజేస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు అత్యాధునిక శస్త్రచికిత్సా పరిజ్ఞానాన్ని చేరవేయాలన్న దిశలో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నానన్నారు. రాజస్థాన్లో 1,500 కిలోమీటర్ల పరిధిలో జరగనున్న ఈ తొలి దశలో 500 పైగా వైద్యులకు శిక్షణ, అభ్యాస అవకాశాలను అందించనున్నారని తెలిపారు. దేశంలో ప్రతి వైద్య నిపుణుడికి అధునాతన శస్త్రచికిత్స సాంకేతికతను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ చేస్తున్న ఈ ప్రయాణం గొప్ప మార్పు దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్-ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపక ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎస్ఎస్ఐ మంత్రం కేవలం మొబైల్ శస్త్రచికిత్స శిక్షణా యూనిట్ మాత్రమే కాదని, ఇది ప్రపంచ స్థాయి శస్త్రచికిత్సా విద్యను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే జాతీయ ఉద్యమం అన్నారు. ఈ యాత్రతో మన దేశంలో తయారైన సర్జికల్ రోబోటిక్స్ శక్తిని ప్రదర్శించడమే కాకుండా, ఆరోగ్య సేవలపై ఉన్న భౌగోళిక అవరోధాలను చెరిపేస్తోందని పేర్కొన్నారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు చేరుకునేందుకు దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. ఇందులో అధునాతన టెలికమ్యూనికేషన్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ఉపగ్రహ కనెక్టివిటీ ద్వారా రియల్ టైమ్ టెలి-సర్జరీలు నిర్వహించగల సామర్థ్యం కోసం పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం ఈ రోడ్‌షో డాక్టర్లకు, ఆరోగ్య నిపుణులకు ప్రత్యక్ష అనుభవం కలిగించే ఒక గొప్ప వేదికగా పని చేస్తుందన్నారు. ఇది ఒక సాంకేతిక ప్రదర్శన మాత్రమే కాదన్నారు. అధునాతన రోబోటిక్ శస్త్రచికిత్స అందుబాటులో ఉండే భవిష్యత్ దిశగా ఒక అడుగు అన్నారు. ఒక్కో నగరం ద్వారా ఒక్కో జీవితాన్ని మార్చే లక్ష్యంతో హెల్త్‌కేర్‌ను మార్చాలన్న ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ లక్ష్యాన్ని మంత్రం పునరుద్ఘాటిస్తోందని తెలిపారు. ఎస్ఎస్ఐ మంత్రం మొబైల్ యూనిట్ ను ప్రత్యేకంగా రూపకల్పన చేశామన్నారు. తద్వారా రోబోటిక్ వ్యవస్థను సురక్షితంగా తరలించేందుకు విశేషంగా రూపొందించిన ప్రవేశ ద్వారం, ర్యాంప్ కలదన్నారు. ఈ యూనిట్‌లో ఉన్న క్యాబిన్ విస్తరించవచ్చున్నారు. టెలిసర్జరీ ప్రక్రియలలో వైద్య సిబ్బందికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. శస్త్రచికిత్సల సమయంలో సంపూర్ణ దృష్టి, భద్రత కోసం డ్రైవర్ క్యాబిన్ శస్త్రచికిత్సా ప్రాంతం నుంచి వేరు చేయడం ద్వారా మంత్రం యూనిట్‌లో పూర్తిస్థాయి శాంతియుతమైన, శస్త్రచికిత్సా వాతావరణం కలదన్నారు. ఎస్ఎస్ఐ మంత్రం ఆరోగ్యరంగాన్ని విప్లవాత్మకంగా మార్చాలన్న సంకల్పానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఉపగ్రహం ఆధారిత రిమోట్ శస్త్రచికిత్సలు నుంచి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్న మొబైల్ సర్జికల్ యూనిట్ల వరకు సామర్థ్యాలను నిరంతరం అభివృద్ధి చేస్తూ ఎస్ఎస్ఐ మొబైల్ హెల్త్‌కేర్‌కు కొత్త నిర్వచనాన్ని ఇస్తున్నామన్నారు.

# సుధాకర్ మృతి టీడీపీకి తీరనిలోటు:యార్లగడ్డ




**గన్నవరం, ఆకాంక్ష :** టిడిపి నాయకులు గుడ్డేటి సుధాకర్ ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. టిడిపి నాయకులు సుధాకర్ వారం రోజుల క్రితం అనారోగ్యాన్ని గురికాగా కుటుంబ సభ్యులు చిన్నఆవుటపల్లి వైద్యశాలలో చేర్పించి చికిత్సనందిస్తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి గురువారం ఉదయం వైద్యశాలలో కన్నుమూశారు. సుధాకర్ మృతదేహాన్ని స్వగ్రామమైన ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామానికి తరలించారు. సుధాకర్ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు పొట్టిపాడు గ్రామానికి చేరుకుని సుధాకర్ మృదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సుధాకర్ కుటుంబ సభ్యులకు సానిభూతిని తెలిపి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో పనిచేసే సుధాకర్ ఆకస్మిక మరణం తనను కలచివేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన విజయం కోసం సుధాకర్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. సుధాకర్ కుటుంబ సభ్యులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు కొలుసు రవీంద్ర, గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసరి రవికుమార్, అట్లూరి నాని, కడియాల బాబు, కుందేటి చంద్రశేఖర్, గండేపూడి నితీష్, బొప్పన హరికృష్ణ, కోనేరు సందీప్, పోతినేని రామకృష్ణ తదితరులు సుధాకర్ మృత్యానికి నివాళులర్పించారు.

# కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం స్పష్టంగా కనిపిస్తున్నాయ్:ఎమ్మెల్యే గద్దె రామమోహన్

## 12వ డివిజన్‌లో కెఎస్ఎస్‌గా ఉన్న ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

### సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది

**పటమట, ఆకాంక్ష :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో చేసిన రాష్ట్ర అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు స్పష్టంగా కనబడుతున్నాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గపరిధిలోని 12వ డివిజన్‌లోని అశోక్‌నగర్, రఘు గార్డెన్స్ రోడ్డులో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుటుంబ సాధికార సారథి (కెఎస్ఎస్)గా ఉన్న ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. 287 బూత్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును ఆయన స్వయంగా అడిగి తెల్సుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. టీడీపీ నాయకులను ప్రజలు వారి కుటుంబసభ్యుల మాదిరిగా ఇంట్లోకి ఆహ్వానించి కూర్చోపెట్టుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందుతున్నాయని చాలా సంతోషంగా చెబుతున్నారన్నారు. వారి కుటుంబంలోని చిన్న పాటి సమస్యలను కూడా తమకు వివరిస్తున్నారన్నారు. తల్లికివందనం ఇద్దరు పిల్లలకు అందిందని, ఫించన్లు కూడా సకాలంలో ఇస్తున్నారని చాలా ఆనందంగా లబ్ధిదారులు చెబుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాలేదని కొంత మంది చెప్పారని అందుకు నాలుగు చక్రాల వాహనాలు, ఆదాయపు పన్ను చెల్లించడం వంటి కారణాలతో సంక్షేమ పథకాలు మీకు అందడం లేదని చెక్ చేసి కారణాలు కూడా వారికి తెలియజేస్తున్నామని చెప్పారు. కరపత్రాన్ని ఇచ్చి వచ్చేయడమే కాకుండా వారితో స్వయంగా మాట్లాడం వల్ల 10 నిమిషాల పాటు కూర్చుని వారితో అప్యాయంగా మాట్లాడం వల్ల వారితో మంచి



సంబంధం ఏర్పడి,ఆ కుటుంబంతో మమేకంగా అవుతున్నామన్నారు. ప్రతి పక్ష పార్టీగా వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజల దగ్గరకు వెళ్ళవచ్చునని కాని వారు వెళ్ళి ప్రజలకు ఏమీ చెబుతారన్నారు. ఫించను రూ.250లు పెంచడానికి జగన్‌కు రెండు సంవత్సరాల సమయం పట్టిందని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే వెయ్యి రూపాయలు పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి అభివృద్ధి పని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు స్పష్టంగా కనబడుతున్నాయని అన్నారు. వైఎస్సార్‌సీపి నాయకులు ఎన్ని అవాస్తవాలు చెప్పినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ పొట్లూరి సాయిబాబు, యలమంచిలి రవీంధ్ర, మహామ్మద్ ఖాలిక్, యార్లగడ్డ సుబ్బారావు, బోడపాటి శ్రీనివాసరావు, తుమ్మల శేషుబాబుతో పాటుగా పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసింది ?

## కవితకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** ఎమ్మెల్సి కవిత లేఖ రాసింది బిఆర్ఎస్ నేతగానా? జాగృతి నాయకురాలిగానా? అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల కోసం కవిత ఉద్యమం ఎక్కడ చేసింది అని అన్నారు. కవితకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బిసి బిల్లు చేసేటప్పుడు కవిత జైల్లో ఊచలు లెక్కపెడుతోందని విమర్శించారు. కవిత ఇప్పటిదాకా బిసిల కోసం ఒక్క మాట మాట్లాడిందా? అని రాజకీయ శూన్యంలో ఉన్న కవిత ఉనికి కోసమే మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. పదేండ్లు బిసిలకు మాజీ సిఎం కెసిఆర్ ఏం చేశారు? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించింది కెసిఆర్ కాదా? అని నిలదీశారు. కాంగ్రెస్ లో కోవర్టులున్నారన్న ఎమ్మెల్యే అనిరుధ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిరుధ్ వ్యాఖ్యలపై తీవ్రంగా పరిగణిస్తున్నామని, పార్టీ నేతలు మాట్లాడేటప్పుడు చూసుకుని మాట్లాడాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడితే ఎలా? అని మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీపడేది లేదని, బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు.

# బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణి



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఇందిరా నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాఎంఎల్సి బొగ్గారపు దయానంద్ గుప్తా, టిజిఆర్డిసి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. పాఠశాల భవన నిర్మాణం పనులను మధ్యలోనే నిలిపివేశారని ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ నేతలు దయానంద్ గుప్తా, రాంరెడ్డి ద్రుష్టికి తీసుకొని వెళ్లగా... ప్రభుత్వం ద్రుష్టికి సమస్యను తీసుకొని వెళ్లి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం 50 వేల పుస్తకాలు పంపిణి చేస్తున్న శరత్ చంద్రను వారు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శశిదర్ రెడ్డి, వెంకటేష్ చారి, రవి కేశవ్ నాయుడు, చిన్నా గౌడ్, చరణ్, అరుణ్, విజయ రంగ, బంటి తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డా.యలమంచి ఉదయ్ కిరణ్ కి సత్కారం



**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మకమైన హానరి డాక్టరేట్ , నేషనల్ సేవారత్న అవార్డుల పురస్కారం లు అందుకున్న సందర్భంగా తమ బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి యలమంచి ఉదయ్ కిరణ్ విశిష్టమైన ప్రజాసేవా దృక్పదం తో చేసిన కార్యక్ర మాలను గుర్తించి రెండు అవార్డుల పురస్కారం లకు గాను శాలువాతో సత్కరించి, ఆయనకు ఇటీవల లభించిన క్రింది గౌరవాలను అభినందించారు. సేవారత్న నేషనల్ అవార్డు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ఇది యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పయనానికి గౌరవప్రదమైన గుర్తింపు. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధంగా నడిచే ఆయన మార్గం, ఈ గౌరవంతో మరింత స్ఫూర్తిని పొంది ప్రజా సేవలో నిబద్ధత కలిగిన సేవలు అందించాలని అభిలషించారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం కి విరాళం అందించిన ఓం ప్రకాశ్ గౌడ్



**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి** మదీనా గూడ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ 75116/- విరాళంగా ఇవ్వడం జరిగింది. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ స్వామివారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ తరపున బోయినపల్లి వినోద్ రావు ధన్యవాదములు తెలుపుతూ శాలువా తో సత్కరించి ఆలయ అర్చక బృందంచే ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు.

# రవికుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెల్పిన ఎస్సీ మోర్చ నూతన అధ్యక్షులు పత్తి బసవ శివ..



**మియాపూర్ ఆకాంక్ష ప్రతినిధి..** శేరిలింగంపల్లి నియోజక బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు , శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ మారబోయిన రవికుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపిన మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కు చెందిన పత్తి బసవ శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి పార్టీ కి నేను అందించిన సేవలను గుర్తించి మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్ష పదవి బాధ్యత ఇచ్చిన సందర్భంగా ఇంచార్జీ మార బోయిన రవి కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపి శాలువతో సత్కరించి, సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ కాలనీ వాసులు కులపెద్దలుచల్ల నరసింహ,కళ్లెం వెంకన్న, కళ్లెం బ్రహ్మానందం బిజెపి కార్యకర్తలు గరుడ సురేష్ కుమార్ గరుడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కు భారీ సంఖ్యలో పాల్గొనాలి

**పిసిసి ప్రతినిధి.. సత్యనారాయణరావు**



**శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిది** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించేకాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనానికి 04-07-2025 ఏఐసీసీఅధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ డివిజన్ కమిటీలు మాజీ జెడ్పిటీసీలు ఎంపీటీసీలు ఎంపీపీలు సర్పంచులు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ కిసాన్ బీసీ ఎస్సీ సెల్అధ్యక్షులు గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పార్టీ అభిమానులు ప్రతీ ఒక్కరు భారీ సంఖ్యలోహాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యనారాయణ రావు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ నాయకులు లీడర్లు అభిమానులుభారీ సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చెయ్యాలని ఆయన తెలియజేసారు

# మండపల్లి గ్రామస్తుల పడిగాపులు: 30 కి.మీ. నడిచి రేషన్ తెచ్చుకునే దయనీయ పరిస్థితి



**ఆకాంక్ష న్యూస్ జీకే. వీధి, జూన్ 3:** అల్లూరి జిల్లాలోని కొయ్యూరు మండలం, మఠం భీరువరం పంచాయితీ పరిధిలోని మండపల్లి గ్రామస్తులు రేషన్ కోసం పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న పలకజీడీ రేషన్ డిపోకు కాలినడకన, వాగులు, కొండలు దాటుకుంటూ వెళ్లి రావడం వారికి తీవ్ర భారంగా మారింది. ఈ ప్రయాణం వర్షాకాలంలో మరింత కఠినంగా మారి, సరుకులు తెచ్చుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మండపల్లి గ్రామస్తులు తమ ఆవేదనను వెలిబుచ్చుతూ, "మా గ్రామం నుంచి పలకజీడీకి రేషన్ కోసం వెళ్లాలంటే సుమారు 30 కి.మీ. దూరం ఉంటుంది. ఈ దూరాన్ని కాలినడకన, వాగులు, కొండలు దాటుకుంటూ వెళ్ళాలి. ముఖ్యంగా ఈ వర్షాకాలంలో రేషన్ తీసుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాము. గుర్రాలపై మోసుకొని రావాల్సిన పరిస్థితి" అని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సమస్యకు పరిష్కారంగా, కేవలం 1 కిలోమీటర్ దూరంలో ఉన్న పి.కె. గూడెం రేషన్ డిపోకు తమ గ్రామాన్ని అనుసంధానం చేయాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పి.కె. గూడెం డిపోకు రోడ్డు సౌకర్యం కూడా ఉందని, ఇది తమకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు తెలియజేశారు. "దయచేసి అధికారులు మా బాధను అర్థం చేసుకొని స్పందిస్తారని వేడుకుంటున్నాము" అని గ్రామస్తులు ప్రాధేయపడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి, వారి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గబ్బంగి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు



**ఆకాంక్ష జులై 3:** అల్లూరి జిల్లా లో గిరిజన గ్రామాలకు ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్యర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం,దీపం పథకం,అన్నక్యా%శీ%టీన్లు,మెగా డిఎస్సి,ఎస్సి వర్గీకరణ,బీసీ సంక్షేమ%శీ%, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్యరాస మణికుమారి, మాజీ ఛైర్మన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ , సీనియర్ నాయకుడు శోభ శ్రీను,యువనాయకులు తామర మూర్తిబాబు,తామర ప్రసాద్,చిట్టిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా వీధి రోడ్లు, చోద్యం చూస్తున్న అధికారులు, అవస్థలు పడుతున్న గిరిజనులు



**అల్లూరి జిల్లా_ఆకాంక్ష జులై 3 :** అల్లూరు జిల్లా పాడేరు మండలం ఐన్నాడా పంచాయతీ పరిధిలో గల గ్రామం చీమల పెల్లి గ్రామ పరిస్థితిఅద్వాన వీధి రోడ్లతో ఆదివాసీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మండలంలో అతి మారుమూల అయినాడ పంచాయతీ చీమలపల్లి గ్రామంలో వీధి రోడ్డు చిత్తడిగా మారింది, వర్షాకాలంలో వీధిలన్నీ మారడంతో గ్రామస్తులు తిరిగెందుకు కూడా వీళ్లు లేకుండా పంట పొలాలుల దర్శనమిస్తుంది, పంచాయితీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలకు నోచుకోలేకుండా దర్శనమిస్తుంది, ఎన్ని కాల సమయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఇచ్చే హామీలను బుట్ట దాఖలు అయిందని దీంతో గ్రామ సమస్య మరింత తీవ్రం అయిందని గ్రామస్తులు వాపోతున్నారు, ప్రజా సమస్యలు పరిష్కారం కు ప్రభుత్వం ప్రతి ఏడాది కోట్ల రూపాయలు పంచాయితీలకు కేటాయిస్తున్న అధికారులు పాలకులు నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోలేకపోతుందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు, ఇప్పటికైనా పాలకులు సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గ్రామం అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణం కు శ్రీకారం చుట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు పంచాయతీ పాలకులు స్పందించకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి తెలియజేస్తూ మా యొక్క గ్రామ పరిస్థితిని తెలియజేస్తున్నాం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం చేయక వెంటనే గ్రామ వీధి రోడ్లు మంజూరు చేయాలి.

# రోడ్డు వెడల్పు కోసం పడగొట్టిన స్థలాలలోబరకాలతో షాపులు



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 03 :** కోర్టు ఉత్తర్వులు పాటించి పోగొట్టిన రోడ్డు పక్కన తిరిగి బరకాలతో షాపులు లేపుతుంటే సెక్రటరీ వీ ఆర్ వో లు పట్టించుకోరా ఆదివాసీ చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెదుర్ల లచ్చి రెడ్డి వ ం ం డ ి ఎ ా ట ం మారేడుమిల్లిమండల హెడ్ క్వార్టర్ లో రోడ్డు వెడల్పు కోసం రోడ్డు కి ఇరువైపులు ఉన్న షాపులు కూల్చడం జరిగింది కాని తిరిగి మరల అక్కడక్కడా చిన్న చిన్న షాపులు రోడ్డు మీదకు వచ్చాయని సెక్రటరీ వీ ఆర్ వో లు ఏం చేస్తున్నారో అర్ధం కావడం లేదని మీరు షాపులు కూడా తొలగించాలని లేక పోతే తిరిగి నెలతిరగకుండానే ఆక్రామాలు జరుగుతాయని లేదు అంటే ఆదివాసీ సోదరులు వాటిని పీకే పరిస్థితి రానివ్వకుండా అధికారులు అయిన మీరు బాధ్యత తీసుకోవాలని అన్నారు రోడ్డు మీదకు వచ్చినవారి షాపు మీద పంచాయితి జరిమానాలు విధించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా 10 రకాల డిపార్ట్మెంట్ వారు కూడా అక్రామ నిర్మాణాల పైన చర్యలు చేపట్టాలని రీషార్టు బీనామిలపై కూడా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు మారేడుమిల్లి మండల అధికారులు వీటన్నింటి పై చర్యలు చేపట్టి ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజలకుఅండగా ఉండాలని అధికారులను పత్రిక ప్రకటన ద్వారా విన్నవించారు

# ఎల్ టి ఆర్ కేసులను వెంటనే పరిష్కరించాలి

## నాన్ ట్రైబల్స్ కి ఆధారాలు లేనప్పుడు LTR కేసులు పదేపదే వాయిదాలు ఎందుకు.?

**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 03 :** అడ్డతీగల లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశంలో తీగల బాబు రావు మాట్లాడుతూ అదే ట్రైబల్స్ దగ్గర ఆధార్ లేకపోతే వెంటనే ఎల్ టి ఆర్ కేసును నాన్ ట్రైబల్ కి కనుకూలంగా మార్చేస్తారు పునాదులు తవ్వుతున్నప్పుడు ఎల్ టి ఆర్ కేసులు పెట్టాం. ఇప్పుడు అవి మూడంతస్తుల బహుళ భవనాలయ్యాయి. అడ్డతీగల లోని మరియు డివిజన్లోని పలు అక్రమ కట్టడాలకు సంబంధించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పెట్టిన కేసులు వాయిదాకు వచ్చాయి. ఈ కేసులు నేటితో తేల్చేద్దామని పదేపదే ఫోన్లు చేసిన అధికారులు తీరా ఎల్ టి ఆర్ కోర్టుకు హాజరైన తర్వాత నాన్ ట్రైబల్స్ కు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో, నాన్ ట్రైబల్స్ తరపున అవకాశం ఇస్తూ వాయిదా వేయటం సరికాదని. నేడు లేని ఆధారాలు మరొక వాయిదాకి ఎలా వస్తాయో అర్థమవ్వట్లేదని, అంటే తప్పుడు ఆధారాలు సృష్టించడానికి నాన్ ట్రైబల్స్ కి అవకాశం ఇవ్వడమే అని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ఆవేదన వ్యక్తపరిచారు. గత సంవత్సరం నా ట్రైబల్స్ పునాదులు తీస్తున్నప్పుడు కేసు వేయడం జరిగిందని సంవత్సరం పాటు వాళ్లకి లేని ఆధారాలు మరో వాయిదాకి ఎక్కడి నుంచి తెస్తారని, అదే ట్రైబల్స్ కీ ఆధారాలు లేకుంటే ఎల్టిఆర్ కేసులను వెంటనే నాన్ ట్రైబల్స్ కి అనుకూలంగా తీర్పులు ఇచ్చేస్తారని ఆయన ఆరోపించారు. ఎస్ డి సి కోర్టులో ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. కోర్టులో వాయిదాలు ఇవ్వటం సహజమే అని అయితే 1/70 చట్టం అమలులో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో వలస వచ్చిన నాన్ ట్రైబల్స్ భూములు ఆక్రమించి బహుళ అంతస్తులు కడుతుంటే వాటికి ఎటువంటి డాక్యుమెంట్స్ లేకపోయినా నాన్ ట్రైబల్స్ కి వాయిదాలు ఇవ్వటం అంటే వాళ్లు తప్పుడు దృవపత్రాలు పొంది ఎల్ టి ఆర్ కోర్టుకి సమర్పించడానికి అవకాశం కల్పించడమే అవుతుందని, కావున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , ఐటీడీఏ రంపచోడవరం ప్రాజెక్టు ఆఫీసర్ ఆలోచన చేసి ఎల్ టి ఆర్ కేసులు త్వరగా పూర్తి చేయాలని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోడిగ నూకరాజు, చోడి ప్రదీప్ కుమార్, అబ్బాయి దొర, ఏడుకొండల దొర , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# ఆక్రామించుకో మంటూరా ఆపుతారా

**రంపచోడవరం కేంద్రలో 1/70 చట్టానికి విరుద్ధంగా అర్కా రిసార్ట్స్ నందు అక్రమ కట్టడాలు కడుతున్న విషయం తెలిసినా ఏమాత్రం పట్టించుకోని ప్రాజెక్ట అధికారి , సబ్ కలెక్టర్.రెవిన్యూ అధికారులు**

**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 03 :** రంపచోడవరం లోఉన్న అర్కా రిసాట్స్ పై తక్షణమే చర్యలు తీసుకుంటారా.. లేక ఆదివాసులతో ఆ స్థలాన్ని ఆక్రమించమంటారా..? ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి, పీసా చట్టానికి విరుద్ధంగా రంపచోడవరంలో ఆర్కా రిసార్ట్స్ లో జరుగుతున్న అక్రమ కట్టడాలను వెంటనే ఆపా బినామీ పేర్లతో నడుస్తున్న ఆర్కా రిసార్ట్స్, లాడ్జి, బార్,రెస్టారెంట్ పై విచారణ జరిపి చర్యలు తీసుకొవాలి ఐటిడిఏ పి.ఓ, సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన సిపిఎం ప్రాంతీయ కమిట రంపచోడవరం నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో ఏజెన్సీ ప్రాంతంలో వెన్నెముకగా 1/70 చట్టానికి, పీసా చట్టానికి విరుద్ధంగా అర్కా రిసార్ట్స్ లో జరుగుతున్న అక్రమ కట్టడాలను తక్షణమే నిలుపుదల చేయాలని, ఆర్కాలో బినామీ పేర్లతో నడుస్తున్న రిసార్ట్స్, లాడ్జి, బార్,రెస్టారెంట్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ, బినామీ పేర్లతో టూరిజం రెస్టారెంట్స్, రిసార్ట్స్, లాడ్జిలు,బార్ నిర్వహిస్తున్న గిరిజనేతరులపై విచారణ జరిపి చర్యలు తీసుకొని, వాటిని గిరిజన సొసైటీలకు అప్పగించి, గిరిజనులకు ఉపాధి కల్పించాలనీ సిపిఎం రంపచోడవరం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ఐటిడిఏ పి.ఓ, సబ్ కలెక్టర్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రంపచోడవరం,మారేడుమిల్లి ప్రాంతంలో గిరిజనేతరులు బీనామీలుగ ఉండి ఆ క్రమంగా టూరిజం, రెస్టారెంట్స్, లాడ్జిలు, రిసార్ట్స్ ఎటువంటి లైసెన్స్, పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారని, రాజ్యాంగం కల్పించిన 5,వ షెడ్యూల్ ప్రాంతలకు 1996 పీసా చట్టం, 1998 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం విస్తరణ పిసా అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి అక్రమ కట్టడాలు, ఎటువంటి వ్యాపారాలు చేయకూడదు అని చట్టాలు చెబుతున్నప్పటికీ గిరిజన చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వీటిపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఎం ప్రాంతీయ కమిటీ ప్రశ్నిస్తుంది ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సీపీఎం ప్రాంతీయ కమిటీగా డిమాండ్ చేశారు. గిరిజన చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరుల (బినామీల పేర్లతో) నడుస్తున్న రిసార్ట్స్, లాడ్జిలు, రెస్టారెంట్లు ఆక్రమ కట్టడాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రంపచోడవరం సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ యం.వాణిశ్రీ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే.శాంతి రాజు ఉన్నారు...




# మల్లికార్జున ఖర్గేకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన స్వాగతం

**ఆకాంక్ష :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆయన ఈరోజు సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. రేపు ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**రాజ్ నాథ్ కూడా హైదరాబాదులో పర్యటన!**

ఇదిలా ఉండగా, కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు హైదరాబాద్ రానున్నారు. రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఆయన బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల్లో రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటారు.



# గూడెం కొత్త వీధి మండలంలో వైసీపీ అత్యవసర సమావేశం:ముఖ్య నాయకులు హాజరు



**ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి జీకే. వీధి జులై 3:** గూడెం కొత్త వీధి మండల పరిధిలోని 16 పంచాయతీల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శుక్రవారం, జూలై 4, 2025న మధ్యాహ్నం 2 గంటలకు పాడేరులోని వి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. పాడేరు శాసనసభ్యులు, అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురుసాల కన్నబాబు , ఎమ్మెల్సీ పెద్దలు బొత్స సత్యనారాయణ , అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్ హాజరుకానున్నారు. వీరితో పాటు పార్లమెంట్ సభ్యురాలు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల వివిధ అనుబంధ విభాగాల నాయకులు, మాజీ అనుబంధ విభాగాల నాయకులు, మండల ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, వైసీపీ కార్యకర్తలు తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

# చింతపల్లిలో ప్రజలకు ఇబ్బందిగా మారిన మద్యం దుకాణం:తొలగింపునకు డిమాండ్



**ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి జీకే.వీధి జూన్ 3:** చింతపల్లి ఊరి మధ్యలో ఉన్న మద్యం దుకాణం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని తక్షణమే తొలగించి ప్రజలకు రక్షణ కల్పించాలని దండకారణ్య విమోచన సమితి (డి ఎల్ ఓ) డిమాండ్ చేసింది. ఈ మేరకు డి ఎల్ ఓ మండల అధ్యక్షుడు వి. రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ రీమల కృష్ణంరాజు డెక్కన్ న్యూస్‌తో మాట్లాడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డి ఎల్ ఓ చింతపల్లి మండల అధ్యక్షుడు వి. రామకృష్ణ మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్యాన్నిచ్చే పండ్లు, కూరగాయల దుకాణాలు ఊరి చివరన ఉండేలా ప్రభుత్వం అనుమతిస్తుందని, కానీ మనిషికి హాని కలిగించే ప్రమాదకరమైన మద్యం దుకాణాన్ని మాత్రం చింతపల్లి ఊరి మధ్యలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఊరికి దూరంగా ఉండాల్సిన మద్యం దుకాణం మధ్యలో ఉండటం వల్ల మద్యం ప్రియులు విచ్చలవిడిగా తాగి రోడ్లపై నడిచే వ్యక్తులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ముఖ్యంగా ఆడవాళ్లను మర్యాద లేకుండా ఎటకారపు చూపులు చూస్తూ, నోటికొచ్చిన కామెంట్స్ చేస్తూ ఆకతాయిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చింతపల్లిలో రోడ్డు విస్తరణ పనులు జరగడం లేదని, ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్డులో ఇరువైపులా వాహనాలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కొందరు తాగుబోతులు రోడ్డు మధ్యలో బండిని నిలిపి విచిత్రమైన వేషాలు వేస్తున్నా, ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రజా ప్రతినిధుల కంటికి కనిపించడం లేదా అని రామకృష్ణ ప్రశ్నించారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని, చింతపల్లి ఊరికి మధ్యలో ఉన్న మద్యం దుకాణాన్ని తక్షణమే తొలగించి, దానిని హనుమాన్ జంక్షన్ వైపు ఏర్పాటు చేసేలా ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని డి ఎల్ ఓ మండల అధ్యక్షుడు వి. రామకృష్ణతో పాటు రీమల కృష్ణంరాజు, సంజీవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి డి ఎల్ ఓ మండల మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తీమలబంధ విద్యార్థుల కష్టాలు: కాలువపై వంతెన నిర్మాణానికి మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ డిమాండ్

**అల్లూరి జిల్లా,ఆకాంక్ష న్యూస్ ప్రతినిధి జీకే వీధి, జులై 3:** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం, జీకే వీధి పంచాయతీ పరిధిలోని తీమలబంధ గ్రామ పాఠశాల విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ వి.అరుణ్ కుమార్ స్పందించారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాల నుండి క్వార్టర్స్ వీధికి చేరుకోవడానికి సుమారు అర కిలోమీటరు దూరం ఉన్నప్పటికీ, మధ్యలో ఉన్న పెద్ద కాలువ విద్యార్థులకు పెద్ద అడ్డంకిగా మారింది. ఈ కాలువను దాటి వెళ్లడం పాఠశాల విద్యార్థులకు అత్యంత ప్రమాదకరంగా మారిందని అరుణ్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని, రాళ్లు, రప్పల మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఆయన వివరించారు. దీనివల్ల విద్యార్థులు జారిపడి గాయాలపాలయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి, కాలువపై వంతెన నిర్మాణం చేపట్టడం ద్వారా తమ గ్రామస్తులకు, ముఖ్యంగా విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూపాలని అరుణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని తీమలబంధ గ్రామ ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా, ఆ పాఠశాల భవనం కూడా రిపేర్ చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాలు పడితే మొత్తం కారిపోతుందని, గోడలు కన్నాలు పడి పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.




# జె అన్నవరం, గొంటువానిపాలెం, ఏలేశ్వరం రహదారి నిర్మించాలి



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జులై 03** రాజవొమ్మంగి:జె అన్నవరం,గొంటివానిపాలెం,ఏలేశ్వరం రహదారి నిర్మించాలంటూ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబులు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిని కోరారు. గురువారం రాజవొమ్మంగి వచ్చిన ఎమ్మెల్యే శిరీష దేవిని గిరిజన సంఘం నేతలు కలిసి రహదారి అద్వాన స్థితి నేపథ్యం వివరించారు. కాంట్రాక్టర్ డబ్బులిస్తే ప్రాధాన్ నిర్మాణం చేపడతామని చెబుతున్నారన్నారు. ఈ రహదారిపై వాహనదారులు, ప్రయాణికులు ప్రయాణం చేయడానికి నరకం చూస్తున్నారని, ముఖ్యంగా గర్భిణీలు స్కానింగ్ లకు ఏలేశ్వరం వెళ్ళవలసిన పరిస్థితి ఉందన్నారు. తొమ్మిదవ నెలలో కూడా వైద్యులు సూచన మేరకు గర్భిణీలు తప్పనిసరి పరిస్థితుల్లో ఈ రహదారి గుండా ప్రయాణించి స్కానింగ్ తీయించాల్సి వస్తుందని, అత్యవసర కేసులు రిఫర్ చేస్తే ఈ రహదారిలోనే సగం సమయం వృధా అయిపోతుంది అని ఈ నేపథ్యంలో ఏజన్సీ ఎమ్మెల్యే గా దృష్టి సారించి రహదారణ నిర్మాణాన్ని కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి మాట్లాడుతూ. ఐటీడీఏ నిధులతో ఐటీడీఏ పరిధిలో ఉన్న రహదారి సిసి రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని ఇప్పటికే ఐటీడీఏ పీవో తో మాట్లాడటం జరిగిందన్నారు. రహదారి నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.






# విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర విస్తృత సమావేశానికి తరలిరండి.

**ఆకాంక్ష " న్యూస్ రిపోర్టర్ జూలై. 03 :** ఈనెల 6 వ.తేదీన విశాఖపట్నం, ఆంధ్ర యూనివర్సిటీలోని జిఎంఆర్ స్మార్ట్ సెమినార్ హాల్ సైన్స్ అండ్ టెక్నాలజీ భవనము నందు, ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ,(ఏపీ ఆదివాసీ జేఏసీ) రాష్ట్ర విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్. ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పూర్వపు సివిల్ సర్వీస్ సభ్యుడు.డాక్టర్ టి.బాబురావు నాయుడు, రచించిన "ఉనికిని కోల్పోతున్న ఆదివాసీలు" అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం ఉదయం 9 గంటలకు అన్ని ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమక్షంలో పుస్తకావిష్కరణ, జరుగుతుందన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ పూర్వపు సివిల్ సర్వీస్ సభ్యుడు, డాక్టర్ టి.బాబురావు నాయుడు.. ప్రారంభ ఉపన్యాసంతో సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. అలాగే ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకుల ఉపన్యాసాల అనంతరం భవిష్యత్ కార్యాచరణ యునైటెడ్ ఫారం ఫర్ రైట్స్ ఆఫ్ ఇండిజన్యూస్ ట్రైబ్స్ ఆఫ్ ఇండియా అనే ముఖ్య ఉద్దేశంతో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున రాష్ట్ర,జిల్లా శాఖల నాయకులు,ప్రతినిధులు,సభ్య సంఘాల నాయకులకు స్వాగతం పలుకుతున్నామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ప్రజా గర్జన న్యూస్ వేదికగా పిలుపునిచ్చారు.

# విశాఖపట్నంలో కాంగ్రెస్ ఎస్టీ నేతల భేటీ

## గిరిజనుల అభ్యున్నతే పార్టీ కృషి నవభారత్



**అల్లూరి జిల్లా, చింతపల్లి ఆకాంక్ష జూలై 3 :-** ఆల్ ఇండియా కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ విక్రాంత్ బురియ ( ఎమ్మెల్యే) బుధవారం నగరానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ రీమల నవభారత్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వినిపించారు. గిరిజనులకు సకాలంలో న్యాయం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాచిపెంట శాంతకుమారి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి రోగులకు సహాయం




**అల్లూరి జిల్లా,చింతపల్లి ఆకాంక్ష ప్రతినిధి జూలై 3 :-** ఇండియన్ క్రిస్టియన్ డే దినోత్సవాన్ని స్థానిక క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ కూడలి నుండి పాత బస్టాండ్ వరకు క్రైస్తవ మతస్తులకు రక్షణ కల్పించాలని, మత బలోపేతానికి ప్రజలు సహకరించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. తరువాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. క్రైస్తవులు ఒకరికి ఒకరు కేక్ తినిపిస్తూ ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పారు. అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసి క్రైస్తవులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రిస్టియన్ సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లూరి విగ్రహానికి శాశ్వత స్థలం ఎప్పట్లో..?



**అల్లూరి జిల్లా,చింతపల్లి ఆకాంక్ష ప్రతినిధి జూలై 03 :-** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం రక్షణా కరువుతో నిర్లక్ష్యానికి గురవుతోంది. ప్రతీ ఏటా జూలై 4న అల్లూరి జయంతిని పురస్కరించుకొని రాజకీయ నాయకులు, అధికారులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తుంటారు. కానీ విగ్రహానికి కనీస సంరక్షణ కూడా అందకపోవడం స్థానికులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చింతపల్లిలోని అల్లూరి విగ్రహాన్ని తొలగించారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో కొత్త స్థలాన్ని గుర్తించి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని ప్రయత్నం జరిగినా, హైకోర్టు ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో హనుమాన్ జంక్షన్ కూడలి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు 100 అడుగుల మేర రహదారిని విస్తరించడంతో స్థల సమస్య తలెత్తింది. గిరిజనుల కోసం ప్రాణత్యాగం చేసిన అల్లూరి సీతారామరాజుకు ఈ విధమైన అవమానం ఎదురవుతుందా...? ఇదేనా గిరిజన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజుకు ఇచ్చే గౌరవమని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీంతో రోడ్లు భవనాల శాఖ కార్యాలయం వద్దకు విగ్రహాన్ని తరలించి తాత్కాలికంగా ఉంచారు. అప్పటి నుంచి వర్షానికి తడుస్తూ, ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా విగ్రహం నిర్లక్ష్యానికి లోనవుతోంది. మూలకు చేరి నిర్లక్ష్యంగా ఉన్న విగ్రహానికి జయంతి రోజున పూలమాలలు వేసే పరిస్థితి ఎక్కడ ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహానికి శాశ్వత స్థలం కేటాయించి, సక్రమంగా ఏర్పాటు చేసి సంరక్షించాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వైసీపీ నేత కుటుంబానికి సానుభూతి ప్రకటించిన భాగ్యలక్ష్మి

## పూలమాలలు వేసి ఘనంగా నివాళి, మృతుడి కుటుంబానికి పరామర్శ



**అల్లూరి జిల్లా,చింతపల్లి ఆకాంక్ష ప్రతినిది జూలై 03 :-** చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయితీకి చెందిన వైసీపీ సీనియర్ యువజన నాయకుడు వినయ్ తండ్రి గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతిచెందారు. ఈ వార్త తెలుసుకున్న పాడేరు మాజీ శాసనసభ్యురాలు, వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి బుధవారం ఉదయం హుటాహుటిన కొలపరి గ్రామానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విపత్కర సమయంలో పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ రూతు, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషదేవి, జడ్పీటీసీ పోతురాజు బాలయ్య, గూడెం ఎంపీపీ బోయినీ కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు పాంగి గణబాబు, పెదబారడ సర్పంచ్ గోపాల్, మాజీ మండల అధ్యక్షులు మోరి రవి, లువ్వాసింగి ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, మాజీ ఎంపీటీసీ బూసారి కృష్ణమోహన్ రావు, మాత్యరాజు లోవ అప్పన్న, రాజారావు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.